నవతెలంగాణ 1
సిరిసిల్ల-కరీంనగర్
బుధవారం 10 మే 2023

సత్తా చాటిన అమ్మాయిలు

- రాష్ట్ర స్థాయిలో పదిలోపు ర్యాంకుల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా
- ఉత్తీర్ణతలో చూస్తే పాసైంది సగం మంది విద్యార్థులే!
- వృత్తివిద్యా కోర్సుల్లో పరిస్థితి మరీ అధ్వానం
- ఫస్ట్ఇయర్‌లో ఏకంగా 30శాతం కూడా దాటని ఉత్తీర్ణత



రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడ్డ ఇంటర్మీడియెట్ ఫలితాల్లో బాలికలు సత్తాచాటారు. రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాలోని నాలుగు జిల్లాలు పదిలోపు ర్యాంకులు సాధించాయి. అయినప్పటికీ ఉత్తీర్ణత విషయానికొస్తే ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 60 నుంచి 69శాతం మధ్యలోనే కరీంనగర్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పెద్దపల్లి జిల్లాలో ప్రథమసంవత్సరం 46శాతం, ద్వితీయసంవత్సరం 59శాతం విద్యార్థులే పాస్‌అయ్యారు. ఇక వృత్తివిద్యాకోర్సుల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. ఏ జిల్లాలో కూడా 65శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారు. అందులోనూ మొదటి సంవత్సరం విద్యార్థుల విషయానికొస్తే జనరల్, ఒకేషనల్ విభాగాల్లో 60శాతం ఉత్తీర్ణతతో కరీంనగర్ జిల్లా మినహా ఏ జిల్లాల్లోనూ 50శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారు. దీంతో ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించివారిలో ర్యాంకుల పరంపర కనిపించినా.. ఫెయిన విద్యార్థుల సంఖ్య కూడా మెండుగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి/కరీంనగర్/ జగిత్యాల/పెద్దపల్లి / సిరిసిల్ల

జనరల్, ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత అంతంతమాత్రమే!

నాలుగు జిల్లాల పరిధిలో ఇంటర్మీడియెట్ జనరల్, ఒకేషనల్ గ్రూపుల వారీగా ఉత్తీర్ణత వివరాలు పరిశీలిస్తే ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 55శాతం నుంచి 69శాతం మంది విద్యార్థులే ఉత్తీర్ణత సాధించారు. అందులోనూ కరీంనగర్ ముందు వరుసలో ఉండగా పెద్దపల్లి జిల్లా వెనుకబడింది. గతంలో కరోనా విజృంభించిన 20219-20, 2020-21 సంవత్సరాల్లో ప్రభుత్వమే విద్యార్థులను వందశాతం మార్కులతో పాస్ చేసిన విషయం తెలిసిందే.

- కరీంనగర్ జిల్లా వరకు జనరల్ విభాగంలో ఫలితాలు కొంత మెరుగ్గా ఉన్నాయి. ఈ జిల్లాలో జనరల్ విభాగంలో ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులు 26509 మంది పరీక్ష రాస్తే 18611 మంది (70శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇది మిగతా జిల్లాలతో పోల్చితే ఫలితాలు మెరుగ్గా ఉన్నాయి. ఇక వృత్తి విద్యాకోర్సుల్లో సగం మంది కూడా పాస్ మార్కులు సాధించలేకపోయారు. మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు 3207 మంది పరీక్ష రాస్తే 1660 మంది (51శాతం) మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.
- రాజన్నసిరిసిల్ల జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6825 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 4295 మంది (62శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో పరిశీలిస్తే మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు 1028మంది పరీక్ష రాస్తే 656 మంది (63శాతం) పాసయ్యారు.
- జగిత్యాల జిల్లాలో జనరల్ విభాగంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 12924 మంది పరీక్ష రాస్తే 8230 మంది (63శాతం) ఉత్తీర్ణత సాధించారు. వృత్తివిద్యా కోర్సుల విభాగంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2238 మంది పరీక్ష రాస్తే 1036 మంది (46శాతం) పాసయ్యారు.
- పెద్దపల్లి జిల్లాలో జనరల్ విభాగంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 8964 మంది పరీక్షరాస్తే 4722మంది (52శాతం) పాసయ్యారు. ఒకేషనల్ విభాగంలో మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు 2233 మంది పరీక్ష రాస్తే 1305 మంది (58శాతం) ఉత్తీర్ణత సాధించారు.

కరీంనగర్, జగిత్యాలకే మెరుగైన ర్యాంకులు

ఉమ్మడి జిల్లాలో 9ఏండ్లుగా ఇంటర్మీడియెట్ పలితాల్లో వస్తున్న ఉత్తీర్ణత శాతం వివరాలు

ప్రథమ సంవత్సరం	ఉత్తీర్ణత శాతం	ద్వితీయ సంవత్సరం	ఉత్తీర్ణత శాతం
2022-23	69	2022-23	70
2021-22	69	2021-22	72
2020-21	100	2020-21	100
2019-20	100	2019-20	100
2018-19	67	2018-19	69
2016-17	62	2016-17	71
2015-16	48	2015-16	58
2014-15	48	2015-16	56
2013-14	48	2013-14	59

ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత ఫలితాలు పరిశీలిస్తేరాష్ట్ర స్థాయిలో పదిలోపు ర్యాంకులను సాధించడం గమనార్హం. కరీంనగర్ జిల్లా ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఐదో స్థానంలో నిలిచింది. జగిత్యాల జిల్లా ప్రతమ సంవత్సరం విభాగంలో రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంకు సాధించగా.. రెండో సంవత్సరం ఫలితాల్లో 10వర్యాంకును సాధించుకుంది. ఇక పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల జిల్లాలు రాష్ట్ర స్థాయిలో మిగతా జిల్లాలతో పోల్చితే వెనుకబడ్డాయి.

జూన్ 4 నుంచి సప్లమెంటరీ పరీక్షలు

\- టీ.రాజ్యలక్ష్మి, కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి



ఈ నెల 10 నుండి 16 తేదీ వరకు రీ వెరిఫికేషన్, రీ వాల్యుయేషన్ ఉంటుంది. అందుకు నిర్దీత గడువులోపు రుసుము చెల్లించాలి. ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలి. వారికి జూన్ 4 నుంచి పరీక్షలు ఉంటాయి.

జూన్ 4 నుంచి సప్లమెంటరీ పరీక్షలు

రీ వెరిఫికేషన్ కోసం ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్మీడియెట్ బోర్డు తెలిపింది. ఇందుకు http://:tsbie.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా రూ.100 చొప్పున ఆరు జవాబు పత్రాలకు రూ.600 చెల్లించాలని సూచించింది. మరోవైపు ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు జూన్ 4 నుంచి నిర్వహించనుంది. విద్యార్థుల కోసం టెలీ మానస్ హెల్ప్‌లైన్ 14416 నెంబర్ ఏర్పాటు చేసినట్టు ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ తెలిపారు. విద్యార్థులు ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చని చెప్పారు. ఇంటర్ ఫలితాల కోసం పాస్‌వర్డ్ TIRN@23 గా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం నుంచే మెమోలు కలర్ ప్రింట్ అవుట్ తీసుకోవచ్చని ఆయన తెలిపారు.

కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియెట్ జనరల్, ఒకేషనల్ గ్రూపుల ఫలితాల వివరాలు

జనరల్	బాలురు పరీక్ష రాసినవారు	బాలురు ఉత్తీర్ణులు	బాలురు శాతం	బాలికలు పరీక్ష రాసినవారు	బాలికలు ఉత్తీర్ణులు	బాలికలు శాతం	మొత్తం విద్యార్థులు పరీక్ష రాసినవారు	మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణులు	మొత్తం విద్యార్థులు శాతం
ప్రథమ	7471	4784	76	6746	5150	76	14217	9934	69
ద్వితీయ	6106	4005	65	6186	4672	75	12292	8677	70
మొత్తం	**13577**	**8789**	**64**	**12932**	**9822**	**75**	**26509**	**18611**	**70**
ఒకేషనల్									
ప్రథమ	1057	354	33	681	400	58	1738	754	43
ద్వితీయ	833	411	49	636	495	77	1469	906	61
మొత్తం	**1890**	**765**	**40**	**1317**	**895**	**67**	**3207**	**1660**	**51**

రాజన్నసిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియెట్ జనరల్, ఒకేషనల్ గ్రూపుల ఫలితాల వివరాలు

జనరల్	బాలురు పరీక్ష రాసినవారు	బాలురు ఉత్తీర్ణులు	బాలురు శాతం	బాలికలు పరీక్ష రాసినవారు	బాలికలు ఉత్తీర్ణులు	బాలికలు శాతం	మొత్తం విద్యార్థులు పరీక్ష రాసినవారు	మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణులు	మొత్తం విద్యార్థులు శాతం
ప్రథమ	1297	570	44	2144	1420	66	3441	1990	57
ద్వితీయ	1322	722	54	2072	1583	76	3384	2305	67
మొత్తం	**2619**	**1292**	**49**	**4216**	**3003**	**71**	**6825**	**4295**	**62**
ఒకేషనల్									
ప్రథమ	284	117	41	216	156	72	500	273	54
ద్వితీయ	297	187	62	231	196	84	528	383	72
మొత్తం	**581**	**304**	**52**	**447**	**352**	**78**	**1028**	**656**	**63**

జగిత్యాల జిల్లా ఇంటర్మీడియెట్ జనరల్, ఒకేషనల్ గ్రూపుల ఫలితాల వివరాలు

జనరల్	బాలురు పరీక్ష రాసినవారు	బాలురు ఉత్తీర్ణులు	బాలురు శాతం	బాలికలు పరీక్ష రాసినవారు	బాలికలు ఉత్తీర్ణులు	బాలికలు శాతం	మొత్తం విద్యార్థులు పరీక్ష రాసినవారు	మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణులు	మొత్తం విద్యార్థులు శాతం
ప్రథమ	2643	1179	44	3547	2445	68	6190	3624	58
ద్వితీయ	3048	1758	57	3686	2848	77	6734	4606	68
మొత్తం	**5691**	**2937**	**51**	**7233**	**5293**	**73**	**12924**	**8230**	**63**
ఒకేషనల్									
ప్రథమ	770	206	26	429	281	65	1199	487	40
ద్వితీయ	744	343	46	295	206	69	1039	549	52
మొత్తం	**1514**	**549**	**36**	**724**	**487**	**67**	**2238**	**1036**	**46**

పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియెట్ జనరల్, ఒకేషనల్ గ్రూపుల ఫలితాల వివరాలు

జనరల్	బాలురు పరీక్ష రాసినవారు	బాలురు ఉత్తీర్ణులు	బాలురు శాతం	బాలికలు పరీక్ష రాసినవారు	బాలికలు ఉత్తీర్ణులు	బాలికలు శాతం	మొత్తం విద్యార్థులు పరీక్ష రాసినవారు	మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణులు	మొత్తం విద్యార్థులు శాతం
ప్రథమ	1850	570	30.81	2608	1485	56.94	4458	2055	46.10
ద్వితీయ	1801	826	45.86	2705	1841	68.06	4506	2667	59.19
మొత్తం	3651	1396	38	5313	3326	62	8964	4722	52
ఒకేషనల్									
ప్రథమ	596	170	28.52	582	429	73.71	1178	599	50.85
ద్వితీయ	491	228	46.44	564	478	84.75	1055	706	66.92
మొత్తం	**1087**	**398**	**36.61**	**1128**	**907**	**80**	**2233**	**1305**	**58**

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల జయకేతనం

నవతెలంగాణ-ఇల్లంతకుంట


లక్ష్మీప్రసన్న


హుతిన్ సాయిరెడ్డి

మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో 106 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 61 మంది విద్యార్థులు పాసయ్యారు. 418 మార్కులతో విజయ్‌కుమార్ ఎంపీసీలో మొదటి స్థానంలో నిలిచారు. అదే విధంగా రెండో సంవత్సరంలో 112 విద్యార్థులు హాజరు కాగా, 99 మంది ఉత్తీర్ణులయ్యారు. 904 మార్కులతో లక్ష్మీప్రసన్న అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు, మండలాని మంచి పేరు కొచ్చారు. ఆదర్శ పాఠశాలలో హుతిన్ సాయిరెడ్డి 973 మార్కుల తో సీఈసీ లో, బీపీసీలో అభిజ్ఞ 980 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మధుకర్ తెలిపారు

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ/గంభీరావుపేట:

గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తాచాటారు. మొదటి సంవత్సర ఫలితాలలో ఉత్తీర్ణత 71శాతం ద్వితీయ సంవత్సర ఫలితాలలో 94శాతం ఉత్తీర్ణత సాధించారాని కళాశాల యాజమాన్యం తెలిపారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రావణి ఎంపీసీలో 1000 గాను 952 సాధించారన్నారు. పెయిల్ ఐనా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా మరల నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించవచ్చని సూచించారు.

ఎన్ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థుల హవా

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఎన్ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ఛైర్మన్ యాద రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్ ,జగిత్యాల ధరూర్ క్యాంప్ కోదండ రామాలయం చైర్మన్ బ్రహ్మాండ భేరి నరేష్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే హవా


దేశ వేని ప్రవీణ్ · మాల్యాల లావణ్య · మానస

నవతెలంగాణ-చందుర్తి

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల అమ్మాయిలదే హవా కొనసాగించారు. ఎంపీసీలో దేశవేని ప్రవీణ్, 964, మాల్యాల లావణ్య956, సీఈసీలో రొంది అరుణ 911, మానస 929,తిరుమలేష్, సౌమ్య 438, సీఈసీలో పిట్టల రేఖ 455 టాపర్‌గా నిలిచారు.

నెలాఖరులోగా లక్ష్యం పూర్తి చేయాలి

- సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ-సిరిసిల్ల.

జిల్లాలోని రైస్ మిల్లర్లు గత 2021-22 రబీ సీజన్ పంటకు సంబంధించి సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని నెలాఖరు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం పౌర సరఫరాలశాఖ అధికారులు, మిల్లర్లతో సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యం మేరకు భారత ఆహార సంస్థకు అందజేత, రబీ ధాన్యం కొనుగోలుపై ఐడిఓసీ మీటింగ్ హల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత 2021-22 రబీ సీజన్ పంటకు సంబంధించి సీఎంఆర్ ప్రాసెసింగ్, అప్పగింత లక్ష్యంను భారత ఆహార సంస్థ నెల పాటు పొడిగించిందనీ అన్నారు. ఈ నెలలో లక్ష్యం పూర్తి చేయకపోతే మిల్లర్‌లకు, ప్రభుత్వానికీ నష్టం వాటిల్లుతుందన్నారు. వచ్చే 20 రోజులు దీనిపై దృష్టి పెట్టి క్లియర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తహశీల్దార్‌లు, రైస్ మిల్లర్లు , వెహికల్ కాంట్రాక్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

కోదురుపాక పీహెచ్‌సీకి ఎన్‌క్వాస్ సర్టిఫికేట్

- కోనారావుపేట, తంగళ్ళపల్లి పీఎస్‌నగర్ అర్బన్ పీహెచ్‌సీలకు ఇటీవలే ఎన్‌క్వాస్ సర్టిఫికేట్.


నవతెలంగాణ-సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ వచ్చింది. ఆమేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు గురువారం సర్టిఫికెట్ అందింది. గతంలో జిల్లాలో వేములవాడ, తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ రాగా ఇటీవలే పిఎస్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తంగళ్ళపల్లి కోనారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడ ఎన్‌క్వాస్ గుర్తింపు దక్కింది. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఈ సర్టిఫికేట్ దక్కిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ రావడంపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు. కృషి చేసిన సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఎట్టిపరిస్థితుల్లోనూ ఎరువుల కొరత రానివ్వొద్దు

- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ సిరిసిల్ల.


పాల్గొన్న కలెక్టర్ అనురాగ్ జయంతి.

జిల్లాలో వానాకాలం పంటల సాగుకు ఎరువుల కొరతను ఎట్టి పరిస్థి తుల్లోనూ రానివ్వవద్దని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌ల వానకాలం సాగుకు సంబంధించి ఎరువుల డిమాండ్, స్టాక్ పోజిషన్, రిక్వైర్మెంట్స్ పై సహకార, వ్యవసాయ, మార్క్ ఫెడ్ అధికారులతో సమీక్షించారు. ఈ వానాకాలం సీజన్ సాగుకు యూరియా సహా అన్ని ఎరువుల కలిపి 42 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల కేటాయింపులు ఉన్నట్లు తెలిపారు. గత వానాకాలం అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ,జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు, జిల్లా మార్కె ఫెడ్ డీఎం దివ్య భారతి తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

- పట్టించుకుని అధికారులు



కొట్టుకుపోయిన మట్టి రోడ్డు చూపుడేతున్న గ్రామస్తులు

నవతెలంగాణ-గంభీరావుపేట

గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్ తండా గ్రామపంచాయతీ మలక్‌పేట తొమ్మిదో ప్యాకేజ్ నుండి వస్తున్న కాలువ పక్కనే ఉన్న తండా వాసులకు రాకపోకలకు కోసం ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి కొట్టుకుపోయింది. కాంట్రాక్టర్‌కు ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కోత మిషన్‌కు, ఐకేపీ సెంటర్ల వద్దకు వెళ్లే లారీలు, ట్రాక్టర్లు ఇతర వాహనాలకు కూడా వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. కొద్ది రోజులుగా కుండపోత వర్షం రావడంతో హార్వెస్టర్ ఇక్కడి నుంచి వెళ్లగా తృటితో ప్రమాదం తప్పింది. అంతే కాకుండా రాత్రిపూట ద్విచక్ర వాహనం నుంచి కిందికి జారీ స్వల్ప గాలకు పాలయ్యారు. సింగ సముద్రం నుంచి పేన మడుగుకు వెళ్లే కాలువకు బ్రిడ్జి కట్టారు కానీ చుట్టుపక్కల మట్టి కొట్టుకపోవడంతో చాలా ఇబ్బందికరంగా మారిందని తెలిపిన పట్టించుకోకుండా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

- నిరుద్యోగ యువత దళారులను నమ్మి మోసపోవద్దు
- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్



నవతెలంగాణ-సిరిసిల్ల.

ఉద్యోగాలు ఇప్పిస్తానని యువతను మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వేములవాడ ప్రభుత్వాస్పత్రిలో ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసాలకు పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి నకిలీ ఉద్యోగ నియామకపత్రాలకు ఉపయోగించిన 3 రబ్బరు స్టాంప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరి వద్ద నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న కుమ్మని ఉపేందర్ తండ్రి, లక్ష్మణ్, వెంకంపెట్ మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో సిరిసిల్లటౌన్ పోలీస్‌లు సిరిసిల్ల పాత బస్టాండ్ ప్రాంతంలో పట్టుకొని విచారించారు. 13 మంది నిరుద్యోగుల వద్ద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పి స్తా అని వారి వద్ద నుంచి రూ.9 లక్షల 40వేలు వసూలు చేశాడని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి అతడు నకిలీ ఉద్యోగ నియామక పత్రలకు ఉపయో గించిన 3 రబ్బరు స్టాంప్‌లను స్వాధీన పర్చుకోని రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు.

టీఎస్‌ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ మేనేజర్‌గా ఎన్.సుచరిత బాధ్యతలు స్వీకరణ

- కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేత
- డిపో మేనేజనర్లతో సమీక్షా సమావేశం
- రీజియన్ ఉత్తమ ఫలితాలకు సమన్వయంతో సాగాలని పిలుపు


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎస్‌ఆర్టీసీ కరీంనగర్ ఆర్ఎమ్ సుచరిత

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

టీఎస్ ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ మేనేజర్‌గా ఎన్.సుచరిత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేసిన ఆర్ఎమ్ ఖుస్రో షా ఖాన్ హైదరాబాద్‌లోని బస్‌భవన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సుచరిత కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రీజియన్ పరిధిలోని డిపో మేనేజర్లతో తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేషన్ స్థాయిలో ఉత్తమ రీజియన్‌గా పరిగణించే విధంగా ఆయా స్థాయిల్లోని అధికారులందరూ సమన్వయంతోపని చేయాలని సూచించారు. ప్రస్తుతం ఏప్రిల్ మాసంలో రీజియన్‌లో కరీంనగర్ -1, వేములవాడ డిపోలు మాత్రమే లాభాల బాటలో ఉన్నాయని, మిగతా డిపోలు కూడా లాభాలు సంపాదించినప్పుడే అనుకున్నలక్ష్యాన్ని చేరుకోగలుగుతామని తెలిపారు. అందుకు తగిన కృషి చేయాలని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ రీజియన్ మేనేజర్ ఎస్.భీంరెడ్డి, డిపో మేనేజర్లు మల్లేషం, వెంకటేశ్వర్లు, అర్పిత,ప్రణీత్, మల్లయ్య, శ్రీనివాస్, నర్సప్ప, ప్రసూన లక్ష్మి, వేదవతి, మనోహర్, మురళీకృష్ణ, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాలుగున్నర ఏండ్లుగా నయ పైసా రాలే.!


- మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచ్‌లు
- మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో సర్పంచ్‌ల బాధలు


మాట్లాడుతున్న సర్పంచ్లు


సమావేశం నుంచి బయటకు వస్తున్న సర్పంచ్‌లు

నవతెలంగాణ-వీర్నపల్లి

స్వయానా ముఖ్యమంత్రి కుమారుడు మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశాన్ని రెండో సారి బహిష్కరించారు. చేసిన అభివృద్ధి పనులకు అధికారులు రికార్డ్ చేయకపోవడం, బిల్లు రికార్డ్ చేసిన నాలుగున్నర ఏండ్లుగా నయ పైసా రాలేదనీ, అప్పుల కాగితాలు తప్ప తమకు ఏమి మిగలేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండలం సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. హాజరైన సర్పంచ్‌లు ఇరవై శాఖల అధికారులు రావాల్సిన సమావేశానికి ఏడు ఎనిమిది శాఖల అధికారులు తప్ప మిగితా అధికారులు రాకపోతే తమ సమస్యలు ఎవ్వరికీ చెప్పేది, ఎవ్వరికీ చెప్పిన వచ్చుమ పోయమ అన్నట్లుగా సమావేశం ఉంది బహిష్కరించారు. వీరికి మండలం లోనీ ఎంపీటీసీలు మద్దతు తెలిపారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, తెలంగాణ క్రీడ ప్రాంగణాల కు, మిషన్ భగీరథ, అభివృద్ధి పనులకు అప్పులు చేసి నాలుగున్నరేండ్లు అవుతున్నా ఒక్క బిల్లు రాలేదని, మరో ఆరు నెలలో పదవి పూర్తవుతుంది కానీ పిఆర్ఎఈ సరైన సమయంలో బిల్లు రికార్డ్ చేయక చేసిన రికార్డు బిల్లు రాకపోవడం ప్రతి సమావేశంలో చెప్పినట్టు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం ధోరణ లేదా కావాలనే బిల్లులు నిలిపివేస్తున్నారని, బిల్లులు రాక అధికారుల తీరుపై కృంగి కృశించి పోతున్న అధికారులకు పట్టనట్లు ఉన్నారని మండిపడ్డారు. అభివృద్ధి పనుల్లో జాప్యం చేస్తే ఉన్నత అధికారులతో, జిల్లా కలెక్టర్‌తో చెప్పిస్తారు నోటీసులు కూడ ఇచ్చారు. బిల్లు రాకపోతే నోటీస్‌లు ఎందుకు ఇవ్వడం లేదు వారి చర్య ఎందుకు తీసుకుంటలేరని ఆరోపించారు. జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ మాలోతు భులా మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. అలాగే మండలాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఇంచార్జి ఎంపిడివో నరేష్, ఎఓ భుమ్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి, జెడ్పీటిసి

నవతెలంగాణ 2
జగిత్యాల
బుధవారం 10 మే 2023

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

నవతెలంగాణ-మెట్‌పల్లి : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల ఇబ్రహీంపట్నం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన కోటగిరి చైతన్యను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ డెలిగేట్ జువ్వాడి నర్సింగ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంద ర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మెటుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లేందుల రాజు, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీని వాస్, మెటుపల్లి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కంబ సురేష్, కొంద్ర అరుణ్, సేవాదళ్ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుడి బాలుడికి వీల్ చైర్ అందజేత

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన కోటి సిద్దార్థ వికలాంగ బాలుడికి వీల్ చైర్ అవసరం కాగ. ఆత్మీయ మిత్రబృందం సభ్యులు ముందుకు వచ్చి వీల్ చైర్‌ను బాలుడికి మంగళవారం అందించారు. కాగా బాలుడి కుటుంబ సభ్యులు ఆత్మీయ మిత్రబృందం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పిట్టల వంశీ, గంప నవీన్, నేమూరి శ్రీధర్, నరేందర్, బోండ్ల రాజేందర్, కోటి అరుణ్, గంప వెంకటేష్, జక్కుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



వీల్ చెర్‌ను అందజేస్తున్న ఆత్మీయ సభ్యులు

ప్రతీ ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఈ సభలో స్వచ్ఛ సర్వేక్షన్‌కు సంబంధించిన ప్రతి ఇంటికి సోక్ పిట్స్ నిర్మించుకునేలా మహిళలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, తహసీల్దార్ మహేశ్వర్, మండల పరిషత్ అభివద్ధి అధికారి ప్రభూ, మండల పంచాయతీ అధికారి దొండ కృపాకర్, ఏపీఎం శంకర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

సీఎం కప్‌పై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 15 నుండి 17 వరకు నిర్వహించే సీఎం కప్-23 కార్యక్రమానికి సంబంధించిన విషయాలపై సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. చైర్మన్ జాజాల భీమేశ్వరి, కన్వీనర్ ప్రభు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రతి గ్రామం నుండి ఒక టీం చొప్పున పాల్గొనేలా ఫీల్డ్ అసిస్టెంట్లకు సర్పంచ్, ఎంపీటీసీల సహకారంతో ఈనెల 11 సాయంత్రం 5 గంటలలోపు టీంలో వివరాలను అందజేయాలని సూచించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్ వంద మీటర్లు, 400 మీటర్లు రన్నింగ్, పురుషులు. మహిళలు ఆటలో ప్రావీణ్యం గల క్రీడాకారులు పాల్గొనే వారు తమ పేర్లను నమోదు చేసుకోవా ల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వర్, జడ్పీటీసీ కంటం భారతి, ఎస్సై ఉమాసాగర్, మండల పంచాయతీ అధికారి దొండ కృపాకర్, ఎంపీటీసీ జలేష్, పాల్గొన్నారు



సమక్షిస్తున్న అధికారులు

విరివిగా మొక్కలను నాటాలి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

విరివిగా మొక్కలను గ్రామాల్లో నాటాలని ఏపీడి బాలే శివాజీ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. వృక్షమాల అనే కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శివాజీ మాట్లాడారు. గోదావరినది పరివాహక ప్రాంతంలో చెట్లు నాటాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తహస్దీల్దార్ మహేశ్వర్, ఎంపీడీవో ప్రభు, మండల పంచాయతీ అధికారి దొండ కృపాకర్, ఏపీవో వినోద్, టి ఏ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలే శివాజీ

రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన నవ్య గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణంలోని నవ్య గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో జూపాక మాధురి 466/470 మార్కులతో స్టేట్ రెండో ర్యాంకు, బానుక దివ్య 465/470 స్టేట్ మూడో ర్యాంకు, ద్వితీయ సంవత్సరం బైపీసీలో 985/1000 మార్కులతో స్టేట్ 6వ ర్యాంక్ సాధించారు. విద్యార్థినులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆయన క్వార్టర్స్‌లో పుష్ప గుచ్చం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



అభినందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన రవీంద్ర బాలికల కళాశాల విద్యార్థినులు

నవతెలంగాణ -మెట్‌పల్లి

మంగళవారం వెలుబడిన ఇంటర్ ఫలితాల్లో రవీంద్ర గర్ల్స్ కాలేజ్ విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ సుద్దాల రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో సైన్స్ విభాగం ఎంపీసీలో అనూష 470/467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. బైపీసీలో బండి హాన్షిక 440/433 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఐదో ర్యాంకులో నిలిచింది. సీఈసీలో తెడ్డు ధనిష్ఠ 500/ 490లతో మూడో ర్యాంకు సాధించగా, ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితా ల్లో ఎంపీసీలో మాదాస్తూ తేజస్వి 1000/990తో స్టేట్ 3వ ర్యాంక్ సాధిం చింది. బైపీసీలో బింగిసారం విజేత 1000/992తో స్టేట్ మొదటి ర్యాంక్, సీఈసీలో చిందం విచ్చుత్న లాలాస 973మార్కులతో సత్తాచాటింది.



ఎల్ది అనూష



బింగిసారం విజేత

ఉత్తమ ప్రతిభ చూపిన మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-మల్యాల

ఇంటర్మీడియల్ ఫలితాలలో మల్యాల మండల నూకపల్లి టీఎస్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో 75 శాతం, రెండో సంవత్సరం ఫలితాలలో 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా మొదటి సంవత్సరం ఎంపీసీలో పి.హరి ప్రియ 445/470, కే.వినయ్ 436, కే.నవీన్ 431, కే.ఉదయశ్రీ 430, టి.శ్రీజ 416, బైపీసీలో ఈ.దీపిక్ 405/440, కే.వీణ 393, కే.వర్షిత 351, సీఈసీలో బి.సాయికిరణ్ 432/500, ఎస్.నర్మద 422, జి.వర్ష 390 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి.అనుశ్రీ 984/1000, జే.శ్రవంతి 971, జి.దివ్య 969, వి.రశ్మిత 956, ఎస్.మల్లేశ్వరీ 951, బైపీసీలో టి.పూజిత 985, ఎస్.సమీర 963, కే.శ్రీజ 957, సీఈసీలో ఏ.ప్రియాంక 883, బి.ప్రత్యూష 864, ఎం.వైష్ణవి 826 మార్కులు సాధించారు.

ప్రజల్లో గర్వంగా తిరిగే ఏకైక పార్టీ బిఆర్ఎస్

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- అభివృద్ధిలో గ్రామాల రూపు రేఖలు మార్పు
- అన్ని వర్గల ప్రజల మేలు చేసిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ-వెల్గటూర్

ప్రజల్లో గర్వంగా తిరిగి ఓట్లు అడిగే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఎండపల్లి మండల కేంద్రంలోని జేపీఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా మంత్రి కొప్పుల హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తాగు నీటి కోసం గ్రామాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, గ్రామాల్లో సర్పంచ్‌లను వాడా మెంబర్స్ మాకు నీళ్ల అత్తలేవు మాకు ఇక్కడ బోర్లు వేయాలని ఒత్తిడి చేసేవారిని గుర్తు చేశారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదని, ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమే అని పేర్కొన్నారు.

ధర్మపురి నియోజకవర్గంలో తెలంగాణ వచ్చిన తర్వాత లక్షా 20ఎకరాలకు నీళ్లను తెచ్చుకునే ఏర్పాటు చేశామని, చెరువుల మరమ్మతులు కాక కాలువల ద్వారా, చెక్ డ్యామ్ కొత్త తూములు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలా ద్వారా గాని వెల్గటూర్ మండలానికి సంబంధించి 13గ్రామాలకు నేరుగా నీళ్ల ఇచ్చేందుకు మేడారం ఎడమ కాలువ పనులు 15రోజుల్లో పూర్తి చేసుకుంటాయన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, సబ్ స్టేషన్లు, కుల సంఘాల భవనాలు, కొత్త ఆస్పత్రి భవనాలు, మన ఊరి మనబడిలో పాఠశాలల అభివృద్ధి చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా దళితుల ఆర్థికాభివృద్ధి కోసం దళితబంధు పథకం ద్వారా ఒక నియోజకవర్గానికి 1100 మందికి ఇచ్చేందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ఈ ఆత్మీయ సమ్మేళనాలు ఎందుకంటే పార్టీ బాగుంటే ప్రభుత్వం బాగుంటుందని, ప్రభుత్వం బాగుంటే ప్రజలకు మరిన్ని సేవలు అందే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లోని అన్ని శాఖల నాయ కులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సింహా చలం జగన్, ఎంపీపీ కులమల్ల లక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్, పడకల్ గ్రామసర్పంచ్ కంది లావణ్య, నాయకులు ముస్కు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

మోసపురిత రిజిస్ట్రేషన్‌పై నానమ్మ ఫిర్యాదు

- మనుమడిపై కేసుకు, రిజిస్ట్రేషన్ బ్లాక్‌కు ఆర్డీవో ఆదేశాలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

తల్లిదండ్రులను కొందరు కన్న కొడుకులతో పాటు మనుమలు సైతం మోసగిస్తూ తమ పేరిట వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటన జరుగుతున్నాయి. జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో ట్రిబ్యునల్ చైర్మన్ ఆర్.డి.మాధురికి కొడిమ్యాల మండలం రామ్ సాగర్ గ్రామానికి చెందిన నీలగిరి అమ్మాయి(86) తన మనుమడు నీలగిరి రామేశ్వర్‌రావు తన పేరిట గల పట్టా భూమిని మోసగించి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, భూమిని తిరిగి తన పేరిట పట్టా చేయించాలని, మోసగించిన మనుమడిపై ఎలాంటి విచారణ చేయకుండా రిజిస్ట్రేషన్ చేసిన కొడిమ్యాల తహశీల్దార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం ఫిర్యాదు చేసింది. ఆ వృద్ధురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొడిమ్యాల మండలం రామ్‌సాగర్ గ్రామానికి చెందిన నీలగిరి అమ్మాయి వృద్ధురాలు. ఆమె భర్త నాలుగేండ్ల క్రితం మృతి చెందాడు. ఆమెకు ఇద్దరు కుమారులుండగా వారిలో చిన్న కొడుకు గతంలోనే పాముకాటు ప్రమాదంలో మరణించగా, ఉన్న పెద్ద కొడుకు ఆమెను పోషించకపోవడంతో ఆ వృద్ధురాలు ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తుంది. రైతుబంధుకు సంబంధించి తహశీల్దార్ కార్యాలయంలో సంతకం పెట్టాలని ఆమె మనుమడైన నీలగిరి రామేశ్వర్‌రావు మోసగించి తనకు నానమ్మ పేరు మీద ఉన్న 2 ఎకరాలు తనకు అమ్మిందని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆ సమయంలో తహసీల్దార్ ఎలాంటి విచారణ లేకుండా రిజిస్ట్రేషన్ చేశాడని ఆర్డీవోకు ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన ఆర్డీవో ఆ భూమి రిజిస్ట్రేషన్‌ను బ్లాక్ చేయాలని, అంతే కాక మోసం చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న మనుమడిపై పోలీసు కేసు పెట్టాలని తహశీల్దార్‌ను ఆర్డీవో ఆదేశించారు. ఎలాంటి విచారణ చేయకుండా రిజిస్ట్రేషన్ చేసిన తహశీల్దార్ పై శాఖపర చర్యలు తీసుకుంటామని ఆర్డీవో పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో రాజ్ మనోహర్ రెడ్డి, సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్,వి.ప్రకాష్ రావు, బెజ్జెంకి లక్ష్మణ్, ఫిర్యాదు దారులు ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఆర్డీవో

ఇంటర్వ్యూలను సద్వినియోగం చేసుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

నవతెలంగాణ -మెట్ పల్లి

కోరుట్ల నియోజకవర్గంలో త్వరలో స్థాపించే వీవీపై ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాల కోసం ఈ నెల 16న కోరుట్ల, మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుద్యోగ యువతకు కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని నియోజకవర్గ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో త్వరలో కోరుట్ల పట్టణంలో ఈ కంపెనీ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ కంపెనీలో ఉద్యోగాల కోసం 16నఉదయం 8 గంటల నుండి 12గంటల వరకు కోరుట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మెట్‌పల్లి పట్టణ క్యాంపు కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. నైపుణ్యం గల యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేణి సుజాత, వైస్ చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంజయ్

సీఎంకు టీజేఎస్ నాయకుడి లేఖ

నవతెలంగాణ -మెట్ పల్లి

మన తెలంగాణ ఉద్యోగాలు మనకు వద్దంటూ సీఎంకు తెలంగాణ జన సమితి మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది వసునూరి శ్రీనివాస్ లేఖ రాశారు. మన నియమాకాలు మనకే అంటూ ఆశపడిన నిరుద్యోగులందరూ, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను ప్రణంగా పెట్టి, లాటి, తూటాలకు బేధరక ఉద్యమం చేసి తెలంగాణ సాధిస్తే, వచ్చిన తెలంగాణలో ఎలాంటి ఉద్యోగ నియా మకాలు లేక నిరుత్సాహానికి గురవుతున్నరని ఈ విషయంలో సీఎంకు కనువిప్పు కలగాలని లేఖ రాసినట్టు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన శరద్ అనే వ్యక్తిని సీఎం తన వ్యక్తిగత సహాయకుడిగా నియమించుకోవడం అంటే తెలంగాణ ప్రజల్ని అవమానించి నట్టేనన్నారు. ఇప్పటి వరకు తెలంగాణపై ప్రేమ చూపిన కేసీఆర్ కేంద్రంలో అధికారం కోసం ఇతర రాష్ట్రాలపై ప్రేమ చూపడం, వారికి ఉద్యోగాలు, కాంట్రాక్టులు అప్పజెప్పడం సరికాదాన్నారు.



లేఖను చూపుతున్న వసునూరి శ్రీనివాస్

అకాల వర్షం..అపార నష్టం.!

- తడిసిన ధాన్యం ఆందోళనలో రైతులు
- కొనుగోళ్లలో నత్తనడక

నవతెలంగాణ-రాయికల్

అకాల వర్షాలతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలవుతోంది. కోత కోసి కొనుగోలు కేంద్రాల్లో తూకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దవుతోంది. మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో రైతుల కంట కన్నీరు మిగిల్చింది. రాయికల్ మండలం కట్కాపూర్, తాట్లవాయి,ధావన్ పెల్లి,కొత్తపేట,మూటపెల్లి, ఆలూరు, వీరాపూర్, రాయికల్, రామాజీపేట్, భూపతిపూర్ తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల పోసిన ధాన్యం తడిసి ముద్దలైంది. పక్షం రోజుల క్రితం ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి మామిడి పంట నేలరాలగా మిగిలిన కాస్త మామిడి పంట నేలరాలి రైతులు నష్టపోయారు.వేసంగీ వరి కోతలు మొదలైన నుండి అకాలవర్షాలు,వడగండ్లు ఈదురు గాలులతో రైతులు పొలాల్లో ఉన్న పంటను కోయలేక,కోసి కుప్పకొచ్చిన ధాన్యాన్ని వానలనుండి కాపాడుకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారు.కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక తార్పాలిన్ కవర్ ,చదును చేయబడ్డ భూమి లేక అరిగోస పడుతున్నారు అన్నదాతలు.మిల్లర్ల సమస్య , కొనుగోలు కేంద్రాల్లో నత్త నడకన తూకం లాంటి సమస్యలతో కల్లాలో పోసిన ధాన్యం తూకం వేయక రైతులు కంటిమీద కునుకు లేకుండా కంటికి రెప్పలా కాపాడుకున్న దాన్యం అకాల వర్షంతో రైతులు ఆందోళన చెందారు. తడిసిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులకు నష్టం కలగకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.



తడిసిన ధాన్యం

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలి

మంత్రి ఈశ్వర్‌కు మద్దులపల్లి గ్రామస్తులు వినతిపత్రం,

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి ఎక్స్ రోడ్డు వద్ద అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేయడం కోసం దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం భూమిపూజ చేశారు. ఇదే క్రమంలో అదే చోట చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తామని పలువురు అక్కడికి చేరుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. హుటాహుటిన చేరుకున్న ఎస్సై కుమారస్వామి ఇరు వర్గాలను శాంతింప చేశారు. దళిత సంఘాల నాయకులు ఎవరి ఇంటికి వారు వెళ్లడం గమనించిన కొందరు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం కట్టిన ఇటికలను రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించడం జరిగింది. దీనిపై దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ ముందు నుండి వెళుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కలిసి ప్రయత్నం చేయడంతో వారిని చూసిన మంత్రి ఈశ్వర్ కారులో నుంచి దిగి వారి సమస్యను విని సమస్య పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దళిత సంఘాల నాయకులతో మాట్లాడుతున్న మంత్రి ఈశ్వర్,

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా సెర్ప్ ఏపీడీ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల అర్బన్ మండలం మోతె, రూరల్ మండలం వెల్దుర్తి సెర్ప్ కొనుగోలు కేంద్రాలను జిల్లా సెర్ప్ ఏపీడీ ఎస్.సుధీర్ మంగళవారం సందర్శించారు. కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను, ఆన్‌లైన్‌లో నమోదు తదితర అంశాలను పరిశీలించి త్వరితగతిన కొనుగోళ్లు పూర్తి చేయాలని సిబ్బందికి, కమిటీ సభ్యులకు సూచించారు. వారి వెంట సీసీ విద్యాసాగర్, వీవోఏలు రజిత, జల, రైతులు,కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బిజెపి నాయకులు నీశంత్ కార్తికేయ

నవతెలంగాణ-మల్లాపూర్

గ్రామపంచాయతీ కారోబార్లు, పారిశుధ్య సిబ్బందిని ఉద్యోగ భద్రత కల్పించాలని బిజెపి నాయకులు పుధరి నిశాంత్ కార్తికేయ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో నిరవధిక సమ్మె చేపడుతున్న పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాఖీ పటేల్, బీజేపీ పట్టణ అధ్యక్షులు లవంగ శివ, బీజేపీ నాయకులు ధనుష్, మనోజ్, నవీన్ పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలకు దీటుగా 'ప్రణుతి' ఫలితాలు

నవతెలంగాణ-రాయికల్

ఇంటర్ ఫలితాల్లో రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగానికి చెందిన విద్యార్థిని పారిపెల్లి ప్రణుతి 991/1000 (హాల్ టికెట్ నెంబర్- 2336206735) రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. ఇల్లెందుల హర్షిని 986, ఎల్లా సంజన 979, బైపీసీ విభాగంలో గాజర్ల అక్షర 968, సీఈసీ విభాగంలో రాజోజి మానస 955 మార్కులు సాధించారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగం నుండి పెద్దిరెడ్డి రక్షిత 449/470 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ మ్యాకల రమేష్,ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ గూడూరి రాము,డైరెక్టర్లు ఏసాల గంగారెడ్డి, గట్టు వినయ్, బండి దిలీప్, మచ్చ శేఖర్, ఉడుత రమేష్, వినయ్, అధ్యాపక బృందం అభినందించారు.



పారిపెల్లి ప్రణుతి

ఇంటర్ ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-జగిత్యాల

మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో తాటిపెల్లి హాసిని 466/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ సాధించింది. బైపీసీ విభాగంలో ముసిపట్ల శ్రీనిధి 436/440 రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ సాధించింది. సీఈసీ విభాగంలో పొలాడి సుస్మిత 491/500, ఎంఈసీ విభాగంలో అయ్యాదురై తరునేష్ 484/500, అదే విధంగా సెకండ్ ఇయర్ ఫలితాలలో ఎంపీసీలో రౌతు శ్రీజ 990/1000, బైపీసీ విభాగంలో రాచర్ల వైష్ణవి 988/1000, సీఈసీ విభాగంలో అల్లకొండ సుకన్య 977/1000, జంగిలి సాయి ప్రియ 977/1000, రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ఎంఈసి విభాగంలో చంద్ర పాల్కల కారుణ్య సెలియా 970/1000 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ ముసిపట్ల రాజేందర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నేరెళ్ల మల్లేశం గౌడ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నవతెలంగాణ-మల్లాపూర్



మంగళవారం వెలువడిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఆదర్శపాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదర్శ పాఠశాల చెందిన విద్యార్థిని ముత్యాల మనీషా ఎంపీసీలో 978 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. సీఈసీ సెకండియర్‌లో సిహెచ్ నిలీష్ కుమార్ 1000/941, బైపిసిలో ఎండి రైష 1000/942, ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో సీఈసీలో పి.శ్రీను 500/433, ఎంపీసీలో ఈ నందిని 470/451, బైపీసీలో జె శ్రీజ 440/398 పాఠశాలలో ఇలా ఫస్ట్ ర్యాంక్‌లో నిలిచారు. పాఠశాల కే వన్నెతెచ్చిన ఈ విద్యార్థులను ప్రిన్సిపల్ అలీముద్దీన్, ఉపాధ్యాయులు లచ్చిరం నరేష్‌లు అభినందించారు. ఫస్ట్ ఇయర్‌లో 95శాతం సెకండ్ ఇయర్ 95శాతం విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులను అధ్యాపక బందం విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గొల్లపల్లి రాహుల్ సిఇసిలో 961, జూపాక భార్గవి బైపీసీలో 931, చంద్రగిరి మణిదీప్ ఎంపీసిలో 914, మేకల అంజలి బైపీసీలో 906 మార్కులు సాధించారు.

తాటిపల్లి గురుకుల విద్యార్థి విష్ణుప్రియకు 980 మార్కులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

తాటిపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విష్ణుప్రియ 980 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గురుకులనికే పేరు తెచ్చింది. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో సారంగాపూర్ మండలం అర్పపల్లికి చెందిన పాలడుగు విష్ణుప్రియ ఇంటర్ బైపీసీ చదివి 986 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల విష్ణుప్రియ పేరెంట్స్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలత, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, అభినందనలు తెలిపారు.

మైనర్లకు డ్రైవింగ్‌పై అవగాహన

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ సీఐ రామచందర రావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ రాము, ట్రాఫిక్ సిబ్బంది ముఖ్యమైన కూడళ్లలో తనిఖీలు చేసి డ్రైవింగ్ చేస్తున్న మైనర్లను పట్టుకున్నారు. వాహనాలను స్టేషన్‌కు తరలించి వారి తల్లి దండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. పిల్లలకు ట్రాఫిక్ రూల్స్‌పై ఎలాంటి అవగాహన లేకుండా నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లి దండ్రులపై చట్ట ప్రకారం కేసులు పెడుతామని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్ఐ రామ్, సిబ్బంది ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

పంచాయతీరాజ్ ఈఎన్‌సీని కలిసిన సర్పంచ్

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలంలోని కొండగట్టులో పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ సంజీవరావుని సర్పంచ్ బద్ధం తిరుపతిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే రవిశంకర్ ప్రతిపాదించిన కొండగట్టు నుంచి ముత్యంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని, మల్యాల నుంచి వయా గుడిపేట మీదుగా (పంపుల్ల) కొండగట్టు ఎస్ టర్నింగ్ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. స్పందించిన ఈఎన్‌సీ సంజీవరావు వెంటనే అధికారులను ఎస్టిమేట్ చేసి పంపండి అని ఆదేశించారు. అతి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి తెలిపారు. వారి వెంట గుడిపేట సర్పంచ్ గొట్టే హనుమంతు ఉన్నారు.



ఈఎన్‌సీని కలిసిన సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

జగిత్యాల జాయింట్ కలెక్టర్ బి.ఎస్.లత

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల చేపట్టాలని, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలో లక్ష్మిపూర్, తిమ్మాపూర్ సెర్ప్ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ, రైతు నమోదు, నాణ్యత ప్రమాణాలు,పుస్తకాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం త్వరితగతిన తూకం వేసి, కేటాయించిన మిల్లులకు ధాన్యం పంపాలని, పంపిన ధాన్యం వివరాలు కేంద్రంలో ఉన్న టాబ్ లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. వారి వెంట తహసీల్దార్ నవీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆంజయ్య, ఏపియం వి.గంగాధర్,సి.సి. రాజేందర్, గంగారాం, వీఓ.ఏలు,కమిటీ సభ్యులు,రైతులు ఉన్నారు.

బస్ డ్రైవర్‌ను సన్మానించిన డిపో మేనేజర్

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి బస్సు డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న బిటి నాయక్ కరీంనగర్ శంషాబాద్ రూట్‌లో డ్యూటీ చేసి ఉత్తమ కేఎంపీఎల్ 6.45తో పాటు 53.00 ఈపికే తీసుకొచ్చి, ఉత్తమ డ్రైవర్‌గా నిలిచాడు. మంగళవారం డిపో మేనేజర్ వేదవతి డ్రైవర్ బీటీ నాయక్‌ను శాలువా కప్పి సన్మానిం చారు. డిపోలోని మిగతా డ్రైవర్‌లు టీం డ్రైవర్‌లు కూడా బీటీ నాయక్‌ని ఆదర్శంగా తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జీపి సింగ్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మెన్ శ్రీనివాస్ ,సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, సూపర్ వైజర్స్, డ్రైవర్లు,కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది, పాల్గొన్నారు.



డ్రైవర్ ను సన్మానిస్తున్న డిపో మేనేజర్

ఎమ్మెల్యేను కలిసిన కాంట్రాక్టు లెక్చరర్లు

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కాంట్రాక్టు లెక్చరర్లు కలిశారు. జూనియర్, డిగ్రీ, తదితర ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు తమను పర్మినెంట్ చేస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పిడుగుపాటుతో మహిళ మృతి

నవతెలంగాణ-జగిత్యాల :

పిడుగుపాటుతో మహిళ మృతి చెందింది. ఈఘటన సారంగాపూర్ మండలం పెంబట్లలో జరిగింది. గ్రామానికి చెందిన జోగిని పద్మ దంపతులు మంగళవారం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. వర్షంతో పాటు ఒక్కసారిగా పిడుగు పడడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. భర్త గంగ మల్లయ్యకు తీవ్ర గాయలు కావడంతో అతని జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. వారిని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు.

అన్ని విభాగాల్లో 'అల్ఫోర్స్' జయకేతనం

నవతెలంగాణ-కరీంనగర్:
రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అన్ని విభాగాల్లో 'ఆల్ఫోర్స్' జయకేతనం ఎగురవేసింది. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీలో ఎస్.హార్షిత 992, ఎస్.ఉజ్వల్ 992, ఎస్.హరిణి 992, జి.వినిత 992, కె.రాజశేఖర్ 992, ఎస్.ప్రణతి 991, డి.వివేకవర్ధన్ 991, సిహెచ్.రిషిత 991, బి.హరిణి 991, ఎం.అరుణ్ కుమార్ 991, ఎం.ప్రణవి 990, జి.సుదేష్ణ 990, టి.స్ఫూర్తి 990, ఏ.అక్షయ 990, టి.శ్రీజ 990 మార్కులు సాధించి ఉన్నత స్థానంలో నిలిచారు. 28 మంది విద్యార్థులు 989 ఆపైన మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్.నిహారిక 992, పి.నిహారిక 990, జి.నవ్య 990, ఎస్.మనస్విని 990 మార్కులు సాధించారు. ఎంఈసీలో సిహెచ్.మనిషి 988, జి.అమూల్య 988, టి.అర్చనా-ప్రవళిక 984 మార్కులు సాధించగా 20 మంది విద్యార్థులు 970, ఆపై మార్కులు సాధించారు. సీఈసీలో ఎం.సాయిప్రసన్న 984, బి.ప్రియాంకా 982 మార్కులు సాధించగా 10 మంది విద్యార్థులు 970 ఆపై మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టి.సాయిత్య 467/470, టి.చరిత 467, డి.సునీత 467, కె.కార్తీక్ బాబు 467, ఎస్.రిషిక 467, వి.అనన్య 467, ఏ.స్మృతకీర్తి 467, పి.చరణ్య 467, పి.శ్రీశాంత్ రెడ్డి 467, ఎం.రాకేష్ 467 మార్కులు సాధించగా 10 మంది విద్యార్థులు 467 మార్కులు, 36 మంది విద్యార్థులు 466 మార్కులు, 52 మంది విద్యార్థులు 465 మార్కులు సాధించారు. బైపీసీలో ఏ.శ్రీనిధి 437/440, సిహెచ్.నిఖిల్ 436, ఠాకూర్ సాయిచరణ్సింగ్ 436, ఇ.ఐశ్వర్యవర్మ 436 మార్కులు సాధించగా 9 మంది విద్యార్థులు 435 ఆపై మార్కులు సాధించారు. ఎంఈసీలో ఎం.వినమ్రత 488/500, సీఈసీలో నిమ్రాఅజ్మీ 490/500, ఎంఈసీలో 480 ఆపై మార్కులు 5 గురు విద్యార్థులు, సీఈసీలో 8 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..పటిష్టమైన ప్రణాళికతో వివిధ అంశాలను రాష్ట్రంలోనే అనుభవజ్ఞులైన అధ్యాపకులచే భోదిస్తూ, ఘన విజయాలు నమోదు చేయడంలో ఇతర విద్యాసంస్థలకు ధీటుగా నిలుస్తుందన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

ఇంటర్ ఫలితాల్లో సాన్వి జయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

నవతెలంగాణ- కరీంనగర్: ఇంటర్ ఫలితాలలో కరీంనగర్ సాన్వి జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పొగాకు విశాల్ 464/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచాడు. లాడే అభిలాష 460, ఆంధ్ర విజ్ఞాన్ రెడ్డి 457, దిడ్డి సాయిచరణ్ 456, పంజాల ఈశ్వర్ 455, పడాల భరత్ తేజ 454, నస్పూరి ప్రసిధర్ 452, ద్వితీయ సంవత్సరంలో పెంచికల సాయి సిద్దార్థ 978, గూగులోత్ జయంత్ 976, రావుల రామ్ చరణ్ 974, మణిదీప్ 972, భాను ప్రసాద్ 972 రాష్ట్రస్థాయి మార్కులు సాధించి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా మార్కుల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం సిరిపురం ప్రసాద్, ఎర్రంశెట్టి మునీందర్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు

నవతెలంగాణ-వీణవంక: రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కోల్ల రాజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రథమ సంవత్సరంలో 73 శాతం, ద్వితీయ సంవత్సరంలో 65 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో దాసారపు విశ్వనాథ్ 392 మార్కులు, బైపీసీలో దాసారపు అక్షిత 404, సీఈసీలో గట్టు నిరోజ 408 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో మర్రి తిరుమల 863 మార్కులు, బైపీసీలో గుంపుల అజయ్ 851, సీఈసీలో ఓరెం నిస్సి 784 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యావేత్తలు అభినందించారు.

టాపర్‌గా నిలిచిన విద్యా కుసుమాలు



నవతెలంగాణ-శంకరపట్నం: రాష్ట్ర విద్యాశాఖ మంగళవారం వెలువరించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పి.లికిత 967, బైపిసి ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ మార్కులను సాధించి కళాశాల ఉత్తీర్ణుల జాబితాలో అగ్రస్థాయిలో నిలిచింది. కావ్య 933 ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ మార్కులను సాధించి కళాశాల అగ్రస్థాయి ఉత్తీర్ణురాలుగా, అదేవిధంగా కే.స్రవంతి 421 బైపిసి, జి.సదాశివాణి 428 ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించారు. మొత్తంగా ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 50 శాతం, ద్వితీయ సంవత్సరంలో 57శాతం, బైపిసి ప్రథమ సంవత్సరంలో 55 శాతం, ద్వితీయ సంవత్సరంలో 80 శాతం శంకరపట్నం కేజీబీవీ కళాశాలలో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, ప్రజా ప్రతినిధులు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినులను, కళాశాల సిబ్బందిని అభినందించారు.

తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు

నవతెలంగాణ-సైదాపూర్: ఇంటర్మీడియట్ ఫలితాలు మంగళవారం విడుదల కాగా సైదాపూర్ మండలం సోమరం తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ, ప్రథమ సంవత్సరం ఫలితాలు ఇలా ఉన్నాయి. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ 59.3 శాతం, బైపిసి 45.5 శాతం, సీఈసీ 69.8 శాతం, ఓరల్ 58.2 శాతంగా ఉన్నాయి. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 58.9 శాతం, బైపిసి 42.9 శాతం, సీఈసీ 52.6 శాతం, ఓరల్ 51.46 శాతం పాసయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో నవ్య శ్రీ 963, శివాని 910, బైపిసిలో శ్రీలత 848, సింధుజ 810, సీఈసీలో రష్మిక 932, భవాని 929, సుప్రియ 895 మార్కులు సాధించి టాప్‌లో నిలవగా... ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అక్షయ 368, బైపిసిలో సరస్వతి 347, సీఈసీలో వైష్ణవి 374 మార్కులు సాధించారు. వెన్నెంపల్లి గ్రామానికి చెందిన అందె శ్రీలత 848 మార్కులు సాధించి టాపర్‌గా నిలవగా.. ఎంపీసీలో ఆకుల నవ్య శ్రీ 963, విశ్వపతి శివాని 914 మార్కులు స్కోర్ చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ పర్వాన తెలిపారు.

కేటీఆర్ పర్యటనతో సింగరేణికి ఒరిగిందేమీ లేదు

ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్



మాట్లాడుతున్న ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని: గోదావరిఖనిలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఏర్పా టు చేసిన నవ నిర్మాణ సభలో పాల్గొన్న మంత్రి కేటీఆర్ పర్యటన వల్ల సింగరేణి కార్మి కులకు ఒరిగిందేమీ లేదని, ఈ సభలో కార్మికుల గురించి గానీ, కాంట్రాక్టు కార్మికుల గురించి గాని ఎలాంటి ప్రకటన మంత్రి చేయక పోవడం కార్మిక వర్గం నిరుత్సాహానికి గురిచేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం కోసమే మంత్రి పర్యటన జరిగినట్టు కార్మిక వర్గం భావిస్తోందని అన్నారు. సింగరేణి లో 2017 గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లో యాజమాన్యం వైఫల్యం చెందిందని, దీనిపై ఏదైనా ప్రకటన చేస్తారని కార్మికులు ఆశపడి చాలా మంది ఈ సభకు హాజరయ్యారని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సంక్షేమం కోసం, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ గౌస్, నాయకులు ఉప్పులేటి తిరుపతి, ఏవీఎస్ ప్రకాశ్, చెప్యాల భాస్కర్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

ఇంటర్ ఫలితాల్లో తగ్గిన ఉత్తీర్ణత

గత ఏడాది మొదటి సంవత్సరంలో 50 శాతం ఉత్తీర్ణత

ఈ ఏడాది 49 శాతం మాత్రమే

నవ తెలంగాణ-పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లాలో గత ఏడాది కంటే ఇంటర్ ఫలితాల్లో ఈ ఏడాది ఫలితాలు తగ్గాయి. గత ఏడాది మొదటి సంవత్సరం 50 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా ఈ ఏడాది 59 శాతానికి తగ్గింది. ఇంటర్ సెకండియర్ ఫలితాలు గత ఏడాది 61 శాతం ఉండగా ఈసారి 59 శాతానికి ఉత్తీర్ణత తగ్గింది. ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా బాలికలే పైచేయి సాధించారు.

తగ్గిన ఫలితాలు..

పెద్దపల్లి జిల్లాలో ఏడాది ఇంటర్ ఫలితాలు తగ్గాయి. గత ఏడాది ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 50 శాతం తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 49 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఒక్క శాతం తగ్గిపోయింది. ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో గత ఏడాది 61 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 59 శాతం మాత్రమే నమోదయింది. రెండు శాతం తగ్గిపోయింది. ఇంటర్ ఫస్టియర్‌లో బాలురు ఫలితాలు 30.81 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 59.94 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఇంటర్ సెకండియర్‌లో బాలురు ఫలితాలు 45.86 శాతం నమోదు కాగా, బాలికలు 68.06 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

ఎస్వీజేసీ విద్యార్థుల విజయ దుందుభి


శ్వేతను అభినందిస్తున్న కరస్పాండెంట్



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

నవతెలంగాణ-కరీంనగర్:
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎస్వీజేసీ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సర ఫలితాలలో ఎంబడి శ్వేత బైపీసీలో 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచింది. ఎంపీసీలో వంగల రిషిక 989, నాగుల లయ 988 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మరోసారి నిలిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో జూల.హర్షిత 465, గడ్డం సాయిభువ 465, గుజార్ మనిదీక్షిత 465, కుమ్మరి సంస్కృతి 465, జె.సంతోష్‌లు 5గురు 465 మార్కులు సాధించారు. కొయ్యడ అభిజ్ఞ 464, బి.ఈక్షిత్ 464, బి.రాహుల్ 464, జి.గణేష్ 464 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో టి.శ్రీఅక్షిత్ 432, గుండా అక్షయ 430 మార్కులు, ఎంఈసీలో మద్దూరి అక్షయ 477 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి విజయానికి కారణమైన అధ్యాపకులను కరెస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి అభినందించారు. ఇంటర్‌తో పాటు జేఈఈ, నీట్, ఎంసెట్ లతో కూడా ఉన్నతమైన శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీజేసీ బాలుర క్యాంపస్ ప్రిన్సిపాల్ వెంకట వరప్రసాద్, బాలికల క్యాంపస్ ప్రిన్సిపాల్ కాంతల రాంరెడ్డి, డైరెక్టర్స్ సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం


కొమురె శివాని, (908), బైపీసీ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం (ప్రథమ)


పీ కరుణ శ్రీ, (968), ఎంపీసీ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం (ప్రథమ)


ఎన్ నరేష్, (915), సీఈసీ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం (ప్రథమ)


ఈ. అభినయ్, (455), ఎంపీసీ, ఇంటర్ ప్రథమ సంవత్సరం (ప్రథమ)


ఎం. లక్ష్మీప్రసూన, (390), బైపీసీ, ఇంటర్ ప్రథమ సంవత్సరం (ప్రథమ)


ఐ.అర్చన (453), సీఈసీ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం (ప్రథమ)

నవతెలంగాణ-వీణవంక:
రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మండలంలోని ఘన్ముక్లకు చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో తెలంగాణ మోడల్ స్కూల్, గన్ముకుల విజయకేతనం ఎగరవేసింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 94 శాతం, మొదటి సంవత్సరం 84 శాతం ఫలితాలు సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ, ఎంపీసీ, ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపుల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి శభాష్ అనిపించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీలో 78 శాతం, మొదటి సంవత్సరం బైపీసీ 86 శాతం, సీఈసీ 70 శాతంతో మెరుగైన ఫలితాలు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో కొమురె శ్రీవాణి 908 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంపీసీలో విద్యార్థిని పి. కరుణశ్రీ (968), సీఈసీలో 915 మార్కులతో ఎన్. నరేష్ మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఈ.అభినయ్ 455, బైపిసిలో ఎం.లక్ష్మీ ప్రసూన 390, సీఈసిలో ఐ.అర్చన 453 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేణుమాధవ్


పప్పు అక్షయ్ బైపిసి 984/1000


ఎండి ఖయస్ 965/1000


జే.రాజ్ కుమార్ 889/1000


సుంకరి శ్రావణి ఎంపీసీ 464/470

నవ తెలంగాణ-హుజురాబాద్:
రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో హుజురాబాద్ విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో 56 శాతం, ప్రథమ సంవత్సరంలో 49 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ నిర్మల తెలిపారు. ఒకేషనల్ ఎలక్ట్రికల్ గ్రూపు నుండి సిద్ధార్థ 958 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాడని, ఫిషరీస్‌లో ప్రనిత 932 మార్కులు, ఎంపీసీలో శబనం 852 మార్కులు, బైపీసీ మండ స్రవంతి 858, సీఈసీలో తూర్పాటి రజిత 716 మార్కులు, హెచ్ఈసీలో అంబాల రమ్య 863 మార్కులు సాధించారని ఆమె తెలిపారు. ప్రథమ సంవత్సరం సీఈసీలో భవాని 368 మార్కులు, ఎలక్ట్రికల్, కమ్యూనికేషన్ గ్రూపు నుండి శశి ప్రీతం 425 మార్కులు సాధించారని తెలిపారు.

కాకతీయ జూనియర్ కళాశాలలో.....

ఇంటర్ ఫలితాలలో హుజురాబాద్ కాకతీయ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి డివిజన్లోనే ప్రథమ స్థానం పొందారని ప్రిన్సిపల్ వేణుమాధవ్ తెలిపారు. ఎంపీసీలో వై.సాత్విక 989 మార్కులు, నందిత 988 మార్కులు, బైపిసి విభాగంలో పి. అక్షయ్ 984, బి.సుహాసిని 981 మార్కులు, సీఈసీలో జి.సాయి మనీ 977, సరోజ్ వర్ధన్ 957 మార్కులు మొదటి సంవత్సరం ఎంపీసీలో జి.మన్మద్ 464 మార్కులు, ఎస్.శ్రావణి 463 మార్కులు, బైపిసిలో సోఫియా 430, పద్మప్రియ 424 మార్కులు, సీఈసీలో డి.కావ్య శ్రీ 481 మార్కులు సబిహ 480 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, డైరెక్టర్లు సిహెచ్ రాజేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, తిరుపతి రెడ్డి అభినందించారు.

మైనార్టీ గురుకుల కళాశాలలో....

ఇంటర్ పరీక్షల ఫలితాలలో మైనార్టీ గురుకుల కళాశాల బాలుర విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఎం.డి అశ్రఫుల్ 416, జీ.రుత్విక్ 408 మార్కులు, బైపీసీ విభాగంలో కె.కృష్ణ కౌశిక్ 421, జి.బలరాం 408 మార్కులు, సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో ఎం.డి.ఖయిస్ 965, ఎం.డి జమీర్ 963, కె.తరుణ్ నాయక్ 960 మార్కులు, బైపిసి విభాగంలో జె.రాజ్ కుమార్ 889, తౌసిఫ్ రెహమాన్ 824 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కే.కుమారస్వామి తెలిపారు.

అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

నవ తెలంగాణ-పెద్దపల్లి:
పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ఉన్న రెడ్డి ఫంక్షన్ హాల్‌లో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించామని పెద్దపల్లి స్టేషన్ అగ్ని మాపక శాఖ అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో

పెద్దపల్లి స్టేషన్ అదనపు ప్రధాన అగ్నిమాపకుడు ఎండీ సిరాజుద్దీన్, వాహనం చోదకుడు పి.చంద్రయ్య, అగ్నిమాపకులు బి.శ్రావణ్ కుమార్, పి.నరేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన ఢిల్లీ జూనియర్ కాలేజ్, డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మెన్ కొత్త సతీష్ రెడ్డి

నవతెలంగాణ- కరీంనగర్: ఇంటర్ ఫలితాలలో ఢిల్లీ జూనియర్ కాలేజ్, డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి పల్లె రిశ్వంత్ 465, లద్దె శివరాజ్ 462 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం నుంచి సుధావేణి రాజేష్ 983, యాగండ్ల మహేష్ 978మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మెన్ కొత్త సతీష్ రెడ్డి, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ, జూనియర్ కాలేజ్ అధ్యాపక బృందం అభినందించారు.

విజయదుందుభి మోగించిన ట్రినిటీ కళాశాలలు



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మెన్ దాసరి ప్రశాంత్ రెడ్డి


నవతెలంగాణ-కరీంనగర్: ఇంటర్ ఫలితాలలో కరీంనగర్, పెద్దపల్లి ట్రినిటీ కళాశాలల విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీలో కే.నిఖిత, ఎం.మానస 990 మార్కులు, కే.అభిజ్ఞ, కే.వెన్నెల 989, జీ.కీర్తన్ రెడ్డి, టి.మనోజ్ఞ 988, ఎం.అనూప్ రెడ్డి, జే.రక్షిత 987, బైపీసీలో చంద్రశేఖర్ 989, ఐ.సాయిలక్ష్మి ప్రసన్న, ఆర్.రిషిత, పి.స్మరణి, వి.నాగజ్యోతి, వి.తేజశ్రీ 988, అక్షర, విఙ్ఞేష్ 985మార్కులు, ఎంఈసీలో ఆర్.సాత్విక 986మార్కులు, సీఈసీలో సుమేర అంజుమ్, పి.ఐశ్వర్య 977, బి.ఆశ 965 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో వి.ఆశ్రిత, ఎం.శ్రావ్య 467మార్కులు, జి.హర్షిత, పి.రక్షేత, ఎం.లక్ష్మీ ప్రసన్న, జి.మహాలక్ష్మి, ఎస్.అభినయ, ఎస్.గణేశ్ 466, కే.నిస్సిజాస్పర్, వి.హారిక, టి.ప్రనవి, సుహీరా అశ్వాక్, ఆర్.శివాని, ఎం.శ్రీజ, కే.అఖిల, కే.వర్షిని, పి.శ్రీనిధి, పి.ప్రవళిక, బి.ప్రశాంత్ 465 మార్కులు, బైపీసీలో ఎస్.గంగాశ్రీ 436, కే.రాణి 435, రిదా హర్మన్ 434, బుప్రా అయిమన్, సీహెచ్.శ్రీనిధి 433, ఏ.వైష్ణవి, అతిఫా నుజహత్ 432మార్కులు, ఎంఈసీలో కే.పూజ 470మార్కులు, సీఈసీలో డి.వర్షిని 489, బి.త్రిశ 481 మార్కులు సాధించారు. ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు జేఈఈ మెయిన్స్‌లో కూడా బెస్ట్ ర్యాంక్స్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మెన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయఢంకా


విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి

నవతెలంగాణ- కరీం నగర్: ఇంటర్ ఫలితాలలో కరీంనగర్ చైతన్య విద్యార్థు లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయఢంకా మ్రోగించారు. రెండో సంవత్సర ఫలితాలలో ఎంపీసీ లో పి.బిందు 990, బైపీసీ లో జి.రోషిని 989, ఎంఈసీలో జి.ఈశ్వర్ తేజ 983, మొదటి సంవత్సర ఫలితాలలో ఎంపీసీలో కె.విశ్వహరితాజ్ 466, కె.స్నిగ్ధ 466, కె.అక్షయ 466. బైపీసీలో ఎం.సిరివెన్నెల 435, ఎంఈసీలో టి.హారిక 479, సీఈసీలో జె.ప్రశాంత్ 491 మార్కులు సాధించారు. మంగళవారం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. శ్రీచైతన్య గ్రూప్ ఆఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించినప్పటి నుంచి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్‌గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటీ జేఈఈ తదితర పోటీ పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, రాధాక్రిష్ణ, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఇంటర్లో విజయ దుందుభి మోగించిన శ్రీ చైతన్య


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్

నవతెలంగాణ- చొప్పదండి: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో చొప్ప దండి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాల విజయ దుందుభి మోగించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జి.శ్రీనిజ 989/1000, సిహెచ్. ప్రవళిక 981/ 1000, కే.సహన 978/1000, ఎస్.నమిత శ్రీ 943/1000, ఎస్.చరణ్ 942/1000, బైపీసీ విభాగంలో ఏ.ప్రవళిక 977/1000, జి.సుప్రియ 973/ 1000, సీఈసీ విభాగంలో బి.అపర్ణ 909/1000. ఇంటర్ ప్రథమ సంవ త్సరం ఎంపీసీ విభాగంలో పి.సాయి శరణ్య 454/470, టి.అఖిల 454/470, టి.విష్ణువర్ధన్ 453/470, ఎస్.మధుమిత 452/470, కే.అనుష 449/470, ఎస్.శివాని 447/470, ఎం.అక్షిత 446/470, బి.శ్రీచరణ్ 446/470, ఎన్. అనురాగ్ పాల్ 446/470, కే.సహస్ర 445/470, ఎస్. వినయ్ 441/470, ఆర్.రమ్యశ్రీ 439/470, డి.సంజయ్ 421/470, డి.హారిక 415/470, ఎల్.సంగీత రాణి 415/470 సీఈసీ విభాగంలో ఏం.సాయి కిరణ్ 484/500, వీ.స్పందన 457/500, ఐ.శివాని 440/500, ఏ.అక్షయ 428/500 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సత్తా చాటిన విద్యార్థులను చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, అధ్యాపకులు అంజనేయులు, జగన్, రాజేశం, రమేష్, గంగాధర్, స్వప్న పాల్గొన్నారు.



బహుత్ కిషోర్

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

అధికార ప్రతినిధిగా కిషోర్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధిగా బహుత్ కిషోర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల పక్షాన జరిగే పోరాటాలను విస్తృతం చేస్తానన్నారు. తనను గుర్తించి బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కేటీఆర్‌కి చిత్తశుద్ధి ఉంటే గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ: రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్‌కి చిత్త శుద్ధి ఉంటే గతంలో రామగుండం ప్రజానీకానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం 8వ కాలనీలోని ప్రెస్ క్లబ్‌లో ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ అక్బర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభ అట్టర్ ఫ్లాప్ అని అన్నారు. రామగుండంలో మైనింగ్ కళాశాల, ఈఎస్ఐ ఆసుపత్రి వంటి ఎన్నో హామీలు ఇంకా హామీలుగానే ఉన్నాయని, కాంగ్రెస్ హయాంలో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తే కేటీఆర్ ఏమీ చేయలేదని అనడం సిగ్గు చేటని విమర్శించారు. గతంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన వాగ్దానాలపై ఎందుకు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కార్మికులు, రామగుండం ప్రజానీకం పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయ సాధిస్తుందని, పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, సెంట్రల్ సెక్రెటరీ ఏట్టం కృష్ణ , సెంట్రల్ సెక్రెటరీ పోచయ్య, ఆర్జీ1 వైస్ ప్రెసిడెంట్ సదానందం బ్రాంచ్ నాయకులు జగన్మోహన్ , సాగర్, మహేష్ బాబు, అల్లావుద్దీన్, సత్యనారాయణ, సలీం, ఓదెలు, ఇస్మాయిల్ తదితులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న యువతికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జూలపల్లి: మండలంలో తేలుకుంట గ్రామానికి చెందిన గుడెల్లి అనూష గత కొన్ని రోజులుగా పేగు కేన్సర్‌తో బాధపడుతోంది. వారి అన్న గుడెల్లి శ్రీకాంత్ ఈ విషయాన్ని కేసీఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌కి వివరించి, చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వెంటనే స్పందించిన బొద్దుల లక్ష్మణ్ రూ.10 వేలను అందజేశారు. మున్ముందు ఇంకే సాయం కావాలన్నా అడగాలని చెప్పి ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సొల్లు పద్మ శ్యామ్, ఉప సర్పంచ్ చొప్పరి నర్సింగమ్, చిగురు రవీందర్ రెడ్డి, రాజయ్య, బొద్దుల నారాయణ, బొద్దుల సాయినాథ్, చిప్ప శ్రీకాంత్, కనకయ్య, వీరేశం, భూమయ్య, మల్లేశం, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల అజిత్ తదితరులు పాల్గొన్నారు.

మంథని సామాజిక వైద్యశాలలో 5 పడకల డయాలసిస్ సెంటర్ మంజూరు

నవతెలంగాణ-మంథని: మంథని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో 5 పడకల డయాలసిస్ సెంటర్ మంజూరయింది. మంథని నియోజకవర్గంలో కిడ్నీ ఫెయిల్యూర్ వ్యాధిగ్రస్తులు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మంథని ప్రాంతంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ నెలకొల్పాలని ఏప్రిల్ 23న తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ కు మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించగా ప్రభుత్వం డయాలసిస్ సెంటర్ మంజూరు చేసింది. డయాలసిస్ సెంటర్ మంజూరిపై స్థానిక ప్రజలు, వ్యాధిగ్రస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి

మంథని తహసీల్దార్‌కు సీపీఐ నాయకుల వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ-మంథని: అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని మంథని తహసీల్దార్ బండి ప్రకాశ్‌కు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించడంతో పాటు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మంథని నియోజక వర్గ కార్యదర్శి గౌతం గోవర్ధన్, నాయకులు కొవ్వూరి రాయలింగు, డేవిడ్ చారి, పోరెడ్డి వెంకట్ రెడ్డి, యాపచెట్టి రాజన్న, రైతు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రతి ఒక్కరూ రైతులకు సహకరించాలి

సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మార్కెట్ కమిటీలోని వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న చైర్మన్లు

నవతెలంగాణ-మంథని: పంటలు చేతికొచ్చే సమయంలో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మున్సిపల్ పరిధిలోని మంథని ఏఎంసీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు, తరలింపు, దిగుమతి ప్రక్రియలో కీలకమైన పాత్ర పోషిస్తున్న హమాలీలు, లారీ కాంట్రాక్టర్లు, మిల్లర్లు ప్రకృతి విపత్తుల సమయంలో వారివారి విధులు నిర్వహిస్తూ రైతులకు అండగా నిలువాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం బస్తాల వివరాలు, మిల్లర్లు, లారీల సమస్య లేకుండా చూడాలని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా సహకార అధికారి, డీఎస్ఓల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంత రెడ్డి, సింగిల్విండో ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, సంఘ డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గొబ్బూరి వంశీ, ఎంపీటీసీ పెండ్లి చైతన్య-ప్రభాకర్ రెడ్డి, లారీ కాంట్రాక్టర్ రావికంటి సతీష్ కుమార్, కార్యదర్శి ముత్తినేని స్వామి, హమాలీ సంఘం కార్యదర్శి సది, సీఈఓ మామిడాల అశోక్ కుమార్, సూపర్వైజర్ బొద్దుల సమ్మయ్య, రైతులు, తదితరులు ఉన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లు పంపిణీ



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మూలసాల, చీకురాయి గ్రామాల్లో రైతులకు మంగళవారం టార్పాలిన్ కవర్లను పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షు రాలు, కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు చిన్న, సన్నకారు రైతులకు వాటిని పంపిణీ చేసినట్లు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీక్ర్మజూ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, పెద్దపల్లి గ్రుజ రామ్మూర్తి, జుజ మెంబెర్స్ గంట్ల రాంచంద్రారెడ్డి, వేల్పుల రమేష్, తాళ్ల నరేందర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విధుల్లోకి రావాలని బెదిరించడం సరికాదు

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న

నవతెలంగాణ-గోదావరిఖని: రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజుల నుండి సమ్మె చేస్తున్న 9వేల మంది పంచాయితీ రాజ్ కార్యదర్శులను సమ్మెను విరమించి విధుల్లోకి చేరకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడాన్ని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ కార్యదర్శి కె.రాజన్న ఖండించారు. సమ్మె సాగతీతకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సమ్మె చేసే కార్మిక సంఘాలను, కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ వారి సమస్యలను పరిష్కరించకుండా వారిపై ఎదురుదాడి ప్రారంభించిందని విమర్శించారు. పంచాయతీరాజ్ కార్యదర్శుల డిమాండ్స్‌ను పునరాలోచించి పరిష్కరించేందుకు చర్చలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ ఉన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు పరుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మండల పరిధిలోని 122 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సీఎం కేసీఆర్ చిత్ర పటంతో కలిపి స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటివరకు ఎనిమిది వేల మందికి పైగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, దొంత శ్రీనివాస్, బాల రాజ్ కుమార్, జంగంపల్లి సరోజన, బాదే అంజలీదేవి, కన్నూరి సతీష్ కుమార్, కుమ్మరి శ్రీనివాస్, సాగంటి శంకర్, అయిత శివకుమార్, మేకల సదానందం, ఇంజపురి పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవ నిర్మాణ సభను జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు

రామగుండం ప్రజల కోసం ఎంతటికైనా తాను సిద్ధమని, చివరి శ్వాస ఈ ప్రాంత ప్రజలకు తాను సేవలందిస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం జరిగిన రామగుండం నవ నిర్మాణ సభను విజయవంతం చేసిన ప్రజలకు, విజయవంతానికి కృషి చేసిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని తెలిపేందుకే రామగుండం నవనిర్మాణ సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, ఇంజపురి పులేందర్, బాల రాజ్ కుమార్, శంకర్ నాయక్, మేకల సదానందం, కో-ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు పొన్నం లక్ష్మన్, నూతి తిరుపతి, మేడి సదానందం, చల్లా రవీందర్ రెడ్డి, అడప శ్రీనివాస్, గోపు అయిలయ్య యాదవ్, బెండె నాగబూషణం గౌడ్ తదితరులున్నారు.

ట్రినిటీ జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:

ఇంటర్మీడియట్ ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. జూనియర్ ఇంటర్లో ఎంపీసీ విభాగంలో ఉమేమ 466 , ఈదునూరి శ్రీకర్ 466, మౌనిక 465, దాడి నికిత 464, అనుమాల నిషా 464 , ఈ. సాత్విక 463, నలుగురికి 462 మార్కులు , ఇద్దరూ 461 మార్కులు , ఇద్దరూ 460 మార్కులు సాధించారు, బైపిసి విభాగంలో ఆర్. హెర్మన్ 434, సీహెచ్ శ్రీనిధి 433, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో కొండి నిఖిత 990, పి. మనోగ్న 988, డి.నిరంజన్ 985, ఎన్. గీత 983, ఇద్దరూ 981 ర్యాంకులు, బైపిసి విభాగంలో సాయి లక్ష్మీ మానస 988 , ధనలక్ష్మి 982 , పంజా వర్షం 981, బి.సింధు 980, సిఈసి విభాగంలో సుమేర అంజుం 977, పొన్నం ఐశ్వర్య 977 , మహ్వష్ జబీన్ 975 తో పాటు కళాశాల చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించార. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు సాధించిన అద్భుతము ఫలితాలే ట్రినిటి విద్యాసంస్థలు అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమనిన్నారు.

ఫలితాలు ఏవైనా ట్రినిటీ ర్యాంకులు సాధించడం ప్రతి ఏటా ఆనవాయితిగా మారిందన్నారు. విద్యార్థుల పట్టుదల అధ్యాపక బందం నాణ్యమైన బోధన వల్లే ర్యాంకులు సాధిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా నాలుగు దశాబ్దాలుగా తమ విద్యా సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థులు పట్టుదల ఉత్తమ బోధన వల్లే ప్రతి ఏడాది రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజిరెడ్డి , అధ్యాపక బందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఈనెల 14 చివరి గడువు



మాట్లాడుతున్న ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: పోటీ పరీక్షల ఉచిత కోచింగ్ ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల నిరుద్యోగ యువతకు 5 నెలల ఫౌండేషన్ కోర్స్ ద్వారా స్టేట్ సర్వీస్ పరీక్షలు గ్రూప్ 1, 2, 3, 4 తో పాటు కేంద్ర సర్వీస్ పరీక్షలైన ఆర్ఆర్‌బీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంక్ పరీక్షలకు ఉపయోగపడే ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్‌లో 100 మందికి కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హతలు కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి **www. tsstudycircle.co.in** ను సంప్రదించాలని, ఈనెల 21న పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం 9885218085 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో స్టడీ సర్కిల్ మేనేజర్ చైతన్య, శిక్షణ అభ్యర్థులు చంద్రశేఖర్, విజయ్, మహేందర్, విక్రమ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో గాయత్రి ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2023 ఇంటర్మీడియట్ ఫలితాల్లో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఎం.శ్రీజా 985 మార్కులు, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో పి.సింధుజ 979 మార్కులు, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో కె.సాత్విక 957 మార్కులు, సీఈసీ ఫస్టియర్ విభాగంలో ఎన్.రాహుల్ 487, బైపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో ఈ లక్ష్మీ ప్రసన్న 417 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-గోదావరిఖని: మంగళ వారం విడుదలయిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో గోదావరి ఖని పట్టణానికి చెందిన శ్రీ కాకతీయ గాంధీ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరం లో ఎన్.తేజశ్విని 992 మార్కులు, బైపిసిలో తస్కిన్ ఫాతిమా 992, సిఇసిలో ఉమైమ మహేరీన్ 974, ఎంపిసి మొదటి సంవత్సరంలో కె.సాయి హర్షిత 465, ఎ.అక్షిత 465, ఆర్.సుప్రియ 464, ఎం.చరిత 463, ఫర్జాన్ 463, ఈశ్వర్ 462, ఎస్.స్ఫూర్తి 461, బైపిసిలో డి.అక్షయ శేఖర్ 434, ఎం.సంజన 421, సిఇసిలో కె.శ్రీని 487, యు.మల్లిక 484, పి.భావన కుమారి 479, ఎంఇసిలో ఎం.శ్రావణి 461 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడంతో పాటు అన్ని రకాల సదుపాయాలు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక టెస్ట్‌లు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని, తద్వారా విద్యార్థులు మార్కులు సాధిస్తున్నారని అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించి, వారి భవిష్యత్ బంగారు మయం కావాలని ఆకాంక్షించారు.

క్రిష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-గోదావరిఖని క్రైం: మంగళవారం విడుదలయిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో గోదావరిఖని ప్రశాంత్‌నగర్‌లోని క్రిష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో మోతుకూరి హన్సిక 470కి 465 మార్కులతో టౌన్ టాపర్‌గా, చిన్నాల సాత్విక 462, అన్నాడి అక్షిత 461, బైపిసి విభాగంలో బంగారి భావన తేజశ్వి 440కి 407, సిఇసి విభాగంలో సుదర్శి అభినయశ్రీ 470కి 451 మార్కులు సాధించారు. సెంకడీయర్‌లో ఎంపిసి విభాగంలో మెహనాజ్ మిస్బా 1000 మార్కులకు 983, మాలెం శ్రీజ 981 మార్కులతో టౌన్ టాపర్లుగా, బైపిసి విభాగంలో రావుల శివ ప్రీతి 971 మార్కులు, సిఇసి విభాగంలో మునిమండ్ల కావ్య 981 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్లు నాగండ్ల రవి కుమార్, డైరెక్టర్ నాగండ్ల జమున, ప్రిన్సిపాల్ ఎం.వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపాల్ ఎస్.తిరుపతి రెడ్డి, కళాశాల అధ్యాపకులు, పోషకులు అభినందించారు.

మెరుగైన ఫలితాలు సాధించిన కేజీబీవీ విద్యార్థినులు

నవతెలంగాణ-ముత్తారం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ముత్తారం మండలంలోని కెజిబివి విద్యార్థినులు మెరుగైన ఫలితాలను సాధించారు. ఎంపిహెచ్‌డబ్ల్యూ ప్రథమ సంవత్సరంలో బెజ్జాల అంజలీ 484, మొట్ల శ్రావ్య 480, ద్వితీయ సంవత్సరంలో చొప్పరి సాయి వర్షశ్రీ 984, చుంచు గౌతమీ 974 మార్కులు సాధించారు. సిఈసిలో ప్రథమ సంవత్సరంలో బూర్లు వైష్ణవి 488, తొటపల్లి రజిత 487 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో ఎరుకల భవానీ 957, దొబిలా వర్ష 914 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల కరస్పాండెంట్, అధ్యాపక బృందం అభినందించారు.

మంథని ప్రభుత్వ కళాశాలలో బాలికలదే హవా

నవతెలంగాణ-మంథని: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో మంథని ప్రభుత్వ బాలికల కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో రంగు వెన్నెల 1000 మార్కులకు గాను 950 మార్కులు, ఎంపీసీ విభాగంలో గడ్డం నీతిశ 943 మార్కులు, సీఈసీలో పోతరవేన సాయి లక్ష్మీ 931, గుమ్మడి కీర్తన 930 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీమ్, అధ్యాపకులు అభినందించారు.

గిరిజన బాలికల కళాశాలలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మంథని: ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంథని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ రెండవ సంవత్సరం విద్యార్థిని జి.అక్షయ 1000 మార్కులకు 968 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు. బైపీసీ రెండవ సంవత్సరంలో పి.దివ్య 942 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో బి.బిందు 470 గాను 428 మార్కులు సాధించగా... బైపీసీ మొదటి సంవత్సరంలో ఎ.కావేరి 440 గాను 406 మార్కులు సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో ఈ కళాశాల నుండి 72 మంది పరీక్షలకు హాజరు కాగా 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 32 మంది ఉత్తీర్ణత సాధించారు.

ఉత్తమ ప్రతిభను కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. బైపీసీ విద్యార్థిని బి. అస్మిత 391/440, సీఈసీ కే.జ్యోతిరాణి 452/500, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎంపీసీ డి. అశ్విత 996/1000, బైపీసీ సీహెచ్.అభినయ 994/1000, సీఈసీ ఎన్.హారిక 821/1000 టాప్ ర్యాంకులో ముందున్నారని ప్రిన్సిపల్ పద్మశ్రీ తెలిపారు.

సీఎం కప్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

• ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్

నవతెలంగాణ-కొత్తపల్లి:

మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ కోరారు. మంగళవారం కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ టోర్నీ సన్నాహక సమావేశం ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ టోర్నమెంట్ విధి విధానాలు ఏర్పాట్లపై చర్చించారు. ఈ పోటీల నిర్వహణకు మండల స్థాయిలో కమిటీ ఉంటుందని ఈ కమిటీలో ఎంపీపీ చైర్మన్‌గా, ఎంపీడీవో మెంబర్ కన్వీనర్‌గా, మున్సిపల్ చైర్మన్, జడ్పిటిసి, ఎమ్మార్వో, ఎంఈఓ, ఎస్సై, మున్సిపల్ కమిషనర్, పిఈటి మెంబర్లుగా ఉంటారని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ తెలిపారు. ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు పోటీలు ఉంటాయని, పోటీలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మార్వో వెంకట్ రెడ్డి, ఎంఈఓ మధుసూదనా చారి, ఎంపీ ఓ శ్రీనివాస్, సర్పంచ్ రాచమల్ల మధు, పీఈటీలు గిన్నె లక్ష్మణ్, రాంరెడ్డి, సత్యనారాయణ, హరీష్, శ్రీనివాస్, కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ కార్డ్‌కు ఆధార్ అనుసంధానంలో ముందంజ

నవతెలంగాణ-శంకరపట్నం:

శంకరపట్నం మండల తహసీల్ కార్యాలమంలో మంగళవారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తహసీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఓటర్ జాబితాల సవరణపై గ్రామాల బీఎల్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుకూలంగా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఓటర్ జాబితా అమలు చేయాలన్నారు. రానున్న ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ ఐడీ, ఆధార్ కార్డుకు అనుసంధానం చేయడంలో రాష్ట్రంలోనే శంకరపట్నం మండలం 91 శాతంతో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ లక్ష్మణ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, అన్ని గ్రామాల బీఎల్‌ఓలు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నియోజకవర్గంలో దళితులకు సముచిత స్థానం లేదు

• బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్

నవ తెలంగాణ-గన్నేరువరం:



మాట్లాడుతున్న శంకర్

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దళిత ద్రోహి అని, దళితుల ఉన్నత స్థాయిని చూసి ఓర్వలేని వ్యక్తి అని బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆరోపించారు. మంగళ వారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గన్నేరువరం మండలానికి తొలిసారిగా ఫ్యాక్స్ చైర్మన్ పదవి ఒక దళితునికి వస్తే పదవీ సమయం పూర్తికాక ముందు క్యాంపు రాజకీయాలు నిర్వహించి అతని చేతనే రాజీనా మా చేయించారని మండిపడ్డారు. ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తికి కట్టబెట్టి ఎమ్మెల్యే అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తున్నాడని ఆరోపించారు. గత 20 రోజులుగా రైతులు వర్షాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కష్టాలు పడుతుంటే ఫ్యాక్స్ డైరెక్టర్లు రైతుల కష్టాలు పట్టించుకోకుండా క్యాంపులకు వెళ్లి తమ జేబులు నింపుకున్నారని ఎద్దేవా చేశారు. రైతుల కష్టాలు పట్టని డైరెక్టర్లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మునిగంటి సత్తయ్య, బండి తిరుపతి, వీరగోని వెంకటేష్, సురేందర్ రెడ్డి కుర్ర హరీష్, శేఖర్, లక్ష్మణ పాల్గొన్నారు.

కన్నాపూర్‌లో చాతి నొప్పితో యువకుడి మృతి

నవతెలంగాణ-శంకరపట్నం:



మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన నూనె రాజు అనే యువకుడు (32) మంగళవారం తన గ్రామంలో చాతి నొప్పితో మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం రాజు తన గ్రామంలో కారులో ప్రయాణిస్తుండగా చాతినొప్పి రావడంతో కారును పక్కన నిలిపి కింద పడిపోయాడు. స్థానికులు చూసి కేశవపట్నం ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పాతర్లపల్లి గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-ఇల్లందకుంట:



ప్రారంభిస్తున్న వైద్యాధికారి

మండలంలోని పాతరపల్లి గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, గ్రామ సర్పంచ్ శ్రీరామ్ మల్లయ్యతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎక్కటి సంజీవరెడ్డి, కంటి వెలుగు కార్యక్రమం ఇంచార్జ్ డాక్టర్ వి.అఖిల్ కుమార్, హెల్త్ ఎడిట్యూడర్ ఏం.మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ కే.గణేష్, గ్రామ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ఆదర్శం

• ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ-గంగాధర



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం ఆచంపల్లితో పాటు గ్రామాల్లో కళ్యాణలక్ష్మీ చెక్కు లను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి , సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా మారిందన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ధర్మకర్త పుల్కం నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, సర్పంచులు శంకర్, మద్దపల్లి గంగాధర్ ఎంపీటీసీ లక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా సీఎం సహాయ నిధి చెక్కులు

నవ తెలంగాణ-గన్నేరువరం:

నిరుపేద కుటుంబాలకు ఆపదలో సీఎం సహాయ నిధి చెక్కులు అండగా నిలుస్తు న్నాయని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు తోట కోటేశ్వర్ అన్నారు. మంగళ వారం మైలారం గ్రామానికి చెందిన తోట లక్ష్మీనారాయణకు వైద్య ఖర్చుల కోసం రూ. 15 వేలు చెక్కును అందజేశారు. ఆపదలో తనకు చెక్కును అందజేయడంతో ఆనందం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే, జడ్పీటీసీ, మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూకల తిరుపతి, మర్రి వెంకట మల్లు, సుద్దాల రాజమల్లు, తోట పర్షయ్య, జక్కన్న పెళ్లి శంకర్, పులి రామకష్ణ, వరాల సతీష్ ,గువ్వ కిట్టు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ కమిషనర్‌తో ఎమ్మెల్యే రమేష్ బాబు సమావేశం

నవతెలంగాణ-వేములవాడ

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్‌తో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సమావేశమయ్యాడు. ఈ సమావేశంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయం, పట్టణంలోని ఇతర దేవాలయాల దూపదీప నైవేద్యం, అనువంశీకుల గుర్తింపు కార్డులు, అర్చక నియామకాలలో తగు ప్రాధాన్యత, పూజలకు పారితోషికం, రాజన్న ఆలయం, అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాటు మార్గాలపై విస్తతంగా చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఐక్య పోరాటాలతోనే జీపీ కార్మికుల జీతాలు పెంచుకుందాం

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్

నవతెలంగాణ-తిమ్మాపూర్:



మాట్లాడుతున్న ఎడ్ల రమేష్

తెలంగాణ గ్రామ పంచాయతి కారోబార్, సిబ్బంది యూనియన్ గత 5 రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా తిమ్మాపూర్ ఎంపిడిఓ కార్యాలయం ఎదుట సమ్మె కు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ఐక్య వేదిక జేఏసి ద్వారా వేతనాలు ప్రభుత్వంతో కొట్లడుదాం అని అన్నారు.విజయం సాధించే వరకు ఉద్యమం చేద్దాం అని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లాలో ఈనెల 21 జేఏసీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె వెళ్తామని ప్రకటించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికులు ఎక్కువ మంది దళితులు. దళిత బంధువుగా గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి ముందు జీతాలు పెంచాలని, బిక్షం వేసినట్టు రూ.1000 ఇచ్చి చేతులు దులుపకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులు ఉంటే జీతాలు లేకుంటే లేదు అంటే సరైన విధానం కాదని,నేరుగా ప్రతి గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.19000 బ్యాంక్ అకౌంట్ పడేలా చూడాలని చెప్పారు.పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అధికారుల, రాజకీయ వేధింపుల అరికట్టి సఫాయి కార్మికుడికి సలాం కొట్టేలా నిర్ణయము తీసుకోవాలని డిమాండ్ చేశారు. సలాం తో పాటు సాయం చేయాలని కోరుతున్నాం.లేనిచో అన్ని సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు నారాదాసు ఆగం రావు, అధ్యక్షులు బుడిగే అంజయ్య గౌడ్, గాజుల కుమార స్వామి, గాదరి శ్రీనివాస్,కనకం రమేష్, ఎలగందుల రాజేంద్ర ప్రసాద్, చింతల శ్రీనివాస్, బరిగెల మల్లయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగను సద్వినియోగం చేసుకోవాలి

• సముద్ర లింగాపూర్ గ్రామ సర్పంచి మోతే రాజయ్య

నవతెలంగాణ-గంభీరావుపేట

కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని సముద్ర లింగాపూర్ గ్రామ సర్పంచ్ మోతే రాజయ్య అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో గల సముద్ర లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం, సీహెచ్ఓ రమేష్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెపై తగ్గేదేలే..

• 12వ రోజు కొనసాగిన పంచాయతీ కార్యదర్శుల సమ్మె
• బతుకమ్మ ఆటతో నిరసన
• వివిధ పార్టీల సంఘీభావం..



బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు.

నవతెలంగాణ సిరిసిల్ల.

జూనియర్ పంచాయతీ కార్యద ర్శులు చేస్తున్న సమ్మె మంగళవారం సాయంత్రం ఐదు గంటలలోపు విరమించి విధుల్లో హాజరు కావాలని ప్రభుత్వం అల్టిమేట్ జారీ చేసింది. అయితే పంచాయతీ కార్యదర్శులు మాత్రం తగ్గేదెలే అంటూ సమ్మె కొనసాగింపు కొనసాగించారు. తమ డిమాండ్లు సాధించుకునే వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలు దాటిన తర్వాత పంచాయతీ కార్యదర్శులు అంతా కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కమాన్ ఎదుట చౌరస్తాలో బతుకమ్మ ఆటలతో మహిళా కార్యదర్శులు తమ తమ డిమాండ్లను పాటల రూపంలో వ్యక్తపర్చారు. ఈ సమ్మెకు జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు రవీందర్, బిజెపి నాయకులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, సిపిఐ నాయకులు కాదారి రాములు, వడ్డేపల్లి లక్ష్మణ్, కార్యదర్శుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి ప్రవీణ్, అజ్మీర లింగమూర్తి, నరేష్, నాగరాజు, అశోక్, జనార్దన్, చంద్రశేఖర్, వాణి, మమత, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వృద్ధురాలి ఆత్మహత్య

నవతెలంగాణ-తిమ్మాపూర్:

కడుపునొప్పి, మోకాళ్ల నొప్పులు భరించలేక ఓ వృద్ధురాలు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. ఈఘటన మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి వివరాల ప్రకారం.. నుస్తులాపూర్ గ్రామానికి చెందిన బండి లచ్చవ్వ (77) కొంతకాలంగా కడుపునొప్పి, మోకాళ్ళ నొప్పులతో బాధపడుతుంది. ఆస్పత్రిలో చూపెట్టిన కూడా నయం కాకపోవడంతో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ రెడ్డి చెప్పారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-తిమ్మాపూర్

మండలంలోని మహాత్మానగర్ గ్రామంలో గల తాపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో సోమవారం సాయంత్రం రెండు బైకులు ఢీకొన్న ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జంకి మండలం బేగంపేట గ్రామానికి చెందిన తానం జనార్దన్‌రెడ్డి తన స్టార్ సిటీపై కరీంనగర్ వెళ్లి కూరగాయలు తీసుకొని తిరిగి హాస్టల్‌కు వస్తున్నాడు. స్విఐ బ్యాంక్ చౌరస్తా వద్ద క్రాస్ చేసి వస్తుండగా శ్రీతాపాల లక్ష్మీ నరసింహ స్వామి గుడి దగ్గరలో హైదరాబాద్ వైపు నుండి కరీంనగర్ వైపు వస్తున్న మోటార్ సైకిల్ జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ గ్రామానికి రసకట్ల జనార్ధన్ అతివేగంగా జనార్దన్ రెడ్డి మోటార్ సైకిల్‌కి ఢీకొట్టాడు. దీంతో జనార్దన్ రెడ్డి క్రింద పడిపోగా తలకు, కన్నుకు బలమైన గాయాలు అయ్యాయి. కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని అపోలో రీచ్‌కు తరలించగా చిక్సిత పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ

నవతెలంగాణ-జమ్మికుంట

బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బహెన్‌జీ మాయావతి ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగిన బీఎస్పీ సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బీఎస్పీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మారెపల్లి మొగిలయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య జిల్లా కార్యదర్శి దొడ్డే శ్రీనివాస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రమేష్ మండల అధ్యక్షుడు రాచపల్లి రమేష్ మండల నాయకులు దాసారపు మహేందర్ నాయకులు మడిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయండి

• అధికారులను ఆదేశించిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-వేములవాడ



మంత్రి కేటీఆర్‌తో ఎమ్మెల్యే రమేష్ బాబు

వేములవాడ నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలంటూ సంబంధిత శాఖల అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఆయన అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ. 70 కోట్లతో వేములవాడ పట్టణం, దేవాలయం, నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో అభివద్ధి కార్యక్రమాల కోసం జూన్ మొదటి వారంలో శంకుస్థాపన చేయడంతో పాటు 25వేల మందితో చేపట్టే ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్ పాల్గొంటారని అన్నారు. ఈ క్రమంలో ఈ నెల 25 వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళుతున్న కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకుఇంటర్వ్యూలు

నవతెలంగాణ-వేములవాడ



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం డిసేబుల్డ్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ క్రమంలో డిసేబుల్డ్ రుణాల కోసం ఆన్‌లైన్‌లో 15 మంది దరఖాస్తు చేసుకోగా 11 మంది, మైనార్టీ రుణాల కోసం 308 మంది దరఖాస్తు చేసుకోగా 193 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సీడీపీఓ ఎల్లయ్యతో పాటు బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు తరలిరావడంతో ఇంటర్వ్యూలు నిర్వహించిన హాల్ సరిపోక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అసలే ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటే చిన్న హాల్ లో ఇంటర్వ్యూలు నిర్వహించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.

జిల్లా బీసీ మహిళ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కరీంనగర్



జిల్లా అధ్యక్షురాలుగా గంగిపెల్లి అరుణ

కరీంనగర్‌లోని స్థానిక రాంనగర్‌లో గల పద్మావతి కల్యాణ మండపంలో నిర్వహించిన బీసీ మహిళ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా బీసీ మహిళ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ లు అధికారికంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలుగా గంగిపెల్లి అరుణ, ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ సంతోషి, ఉపాధ్యక్షురాలుగా ఎగ్గొజు పావని, కటకం దీప్తి, నగునూరి శ్రీలత, సంగేం కవిత, కార్యదర్శులుగా తాల్లపెల్లి వరలక్ష్మి, కాట్నపెల్లి రజని, తిప్పర్తి భారతి, ప్రచార కార్యదర్శులుగా అనసూరి వాణి, ఎమ్మాడోజు సరోజన, అధికార ప్రతినిధులుగా నీలం శ్రీదేవి, అమ్ము రాధ, లను నియమించారు. అలాగే కరీంనగర్ నగర అధ్యక్షురాలుగా సౌళ్ల స్వరూపా రాణి, ప్రధాన కార్యదర్శిగా కొత్తపెల్లి జ్యోతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు అరుణ మాట్లాడారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి దుంపట మురళి, బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వసతి గృహాన్ని ప్రారంభించిన మేయర్



మాట్లాడుతున్న మేయర్ సునీల్ రావు

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఉజ్వల పార్క్ సమీపంలో ప్రభుత్వ నిధుల ద్వారా నిర్మించిన నాయీబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహాన్ని మేయర్ సునీల్ రావు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..నాయీబ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో నాయీబ్రాహ్మణులకు విద్యార్థి వసతి అభివృద్ధికి జిల్లా మంత్రి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌లు కట్టుబడి ఉన్నారని తెలిపారు. అనంతరం తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ..నాయీబ్రాహ్మణులకు ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మానల కిషన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గర్యకుర్తి శంకర్, శ్రీరాముల రమేష్, శ్రీరాముల శ్రీకాంత్, గర్యకుర్తి రాజశేఖర్, గడ్డం రాజు, నడిగొట్టు కుమార్, మల్లెంకి శ్రీనివాస్, గర్యకుర్తి నర్సయ్య, బోనకుర్తి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సీఎంఆర్ ధాన్యం పూర్తి చేయాలి

• అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్

నవతెలంగాణ-కరీంనగర్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్

యాసంగి 2021- 22 పెండింగ్ సీఎంఆర్ ధాన్యాన్ని ఈనెల 31లోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రైస్ మిల్లర్స్, పౌర సరఫరాల శాఖ అధికారులతో జిల్లాలోని బకాయి ఉన్న సీఎంఆర్ ధాన్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. .సీఎంఆర్ ధాన్యము బకాయి ఉన్న రైస్ మిల్లర్స్ రోజువారీగా పెట్టాల్సిన సీఎంఆర్ ధాన్యానికి టార్గెట్ నిర్దేశించారు. టార్గెట్ ప్రకారం సీఎంఆర్ ధాన్యం మే 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేష్, జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింగారావు, కార్యదర్శి కరుణాకర్, రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

ఎన్జీటీ ఉత్తర్వుల ప్రకారం ఇసుక తవ్వకాలను నిలిపివేయాలి

నవతెలంగాణ-వీణవంక:

కరీంనగర్ మానేరులో ఎన్జిటి ఉత్తర్వుల ప్రకారం ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని మానేరు పరిరక్షణ సమితి ఉద్యమకారులు సంది సురేందర్ రెడ్డి, పుదరి అనిల్, కొలిపాక తిరుమల్, మోటం వెంకటేష్, బత్తిని నరేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు నిషేధమని తెలిపారు. ఇటీవల మానేరులో ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చిన కలెక్టర్ ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. గతంలో పెద్దపల్లి జిల్లాలో తవ్వకాలు నిలిపివేసినట్లు తెలిపారు. వీణవంక మండల పరిధిలో మల్లారెడ్డిపల్లి , చల్లూరు , కొండపాక తదితర గ్రామాల్లో ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా రైతులు నిరసన వ్యక్తం చేసినా అక్రమ కేసులు బనాయిస్తూ యదేచ్ఛగా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. దాంతో మానేరు పరిరక్షణ సమితి మరోసారి ఎన్జీటీ న్యాయ స్థానాన్ని ఆశ్రయి ంచగా మానేరు నదిలో ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయాల్సిందిగా ఉత్తర్వులు ఇచ్చినట్లు చెప్పారు. రైతుల నోట్లో మట్టి కొడుతూ భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేస్తున్న ఇసుక మాఫియాను అరికట్టడానికి అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

• చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవ తెలంగాణ-రామడుగు:

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండ లంలోని వెలిచాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి కిష్టారావుపల్లి ముదిరాజ్ సంఘం వరకు సుడా నిధుల నుండి మంజూరైన 55 లక్షల రూపాయల విలువైన సిసి రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మెన్ జీవీ రామకృష్ణారావు, స్థానిక సర్పంచు వీర్ల సరోజనా ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు, రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర రావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు శుక్రొద్దిన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ మామిడి తిరుపతి, పార్టీ అధ్యక్షుడు గంట్ల జితెందర్ రెడ్డి, నాయకులు గంట్ల వెంకటరెడ్డి, కలిగేటి లక్ష్మణ్ తదితరులున్నారు.

చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-సైదాపూర్:

మండల పరిధిలోని 16 మంది లబ్దిదారులకు 16 లక్షల 1856 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను 9 మంది లబ్దిదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 1లక్ష 67 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే సతీష్ బాబు అందజేశారు. అనంతరం వెన్కేపల్లి గ్రామంలో తుమ్మల చెరువు నుండి పోలుకమ్మ చెరువు వరకు 19 లక్షల 80 వేల రూపాయలతో చేపడుతున్న కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వీర్లబండ వద్ద మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరి జలాలు సైదాపూర్ మండలానికి తెచ్చిన ఘనత సీఎం కెసిఆర్ దే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం

నవతెలంగాణ-తిమ్మాపూర్:



స్వీట్లు పంపిణీ చేస్తున్న రాంచంద్రం

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మానకొండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం హర్షం వ్యక్తం చేస్తూ, మానకొండూర్ అసెంబ్లీ కేంద్రంలో కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. అనంతరం అయన విలేకరులతో మాట్లాడారు. మొన్న హైదరాబాద్‌లో జరిగిన భరోసా సభని విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి ప్రవీణ్ కుమార్‌ని సీఎం అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాతంగి మల్లయ్య, కొండపల్కల సెక్టార్ అధ్యక్షులు వాసాల భాను చందర్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ నేత, శంకరపట్నం మండల అధ్యక్షులు దేవునూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల సంపత్, రేణికుంట సెక్టార్ అధ్యక్షులు కనకం రఘు, సీనియర్ నాయకులు ఆరెపల్లి వినోద్, అనిల్ పాల్గొన్నారు.

ఈనెల 15 నుంచి సీఎం కప్ టోర్నమెంట్

నవతెలంగాణ-తిమ్మాపూర్:

ఈనెల 15 నుంచి 17 వరకు మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీఎం కప్ టోర్నమెంట్ మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు మంగళవారం ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు ఉంటాయని, అర్హత, ఆసక్తి కలిగిన వారు నేటి నుంచి 14వ తేది వరకు 9959451012 హన్మంతు పిఈటికి ఫోన్ చేసి ఎంట్రీ చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి ఒక టీం తప్పనిసరిగా ఆటల్లో పాల్గొనాలని అన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సహకార సంఘం చైర్మన్

నవతెలంగాణ-తిమ్మాపూర్:



ప్రత్యేక పూజలు చేస్తున్న రవీందర్ రెడ్డి

మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు కిరణ్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామి నామస్మరణలతో, దీక్షాపరుల భజనలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. అనంతరం హనుమాన్ దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రణీత్ రెడ్డి, గురు స్వాములు దీక్షపరులు, నాయకులు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల గోసను ప్రభుత్వం పట్టించుకోవాలి

నవతెలంగాణ-గన్నేరువరం:

జీపీ కార్మికులు లేనిదే గ్రామాల అభివద్ధి శూన్యమని, ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే కార్మికులందరినీ రెగ్యులర్ చేసి గౌరవ వేతనాలను అందజేయాలని బిజెపి మండల అధ్యక్షులు నగునూరి శంకర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న కారో బార్లు, పారిశుధ్య కార్మికులకు బిజెపి మండల శాఖ తరఫున సంఘీభావం తెలిపారు. జిపి కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్షను విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మునిగంటి సత్తయ్య, బండి తిరుపతి, ప్రధాన కార్యదర్శి కాంతాల శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు

నవ తెలంగాణ-పెద్దపల్లి: తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు అందజేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు 20 శాతం వాటా కేటాయించి ప్రతినెలా పెన్షన్ మంజూరు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి వారి సమస్యలు పరిష్క రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గటయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ , గుడిసె గట్టయ్య యాదవ్ , పెద్దపల్లి మండల అధ్యక్షులు కాలువల తిరుపతి , మంథని మండల అధ్యక్షులు గోగుల రాజీ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి మంతని విజయ్ కుమార్ , జిల్లా నాయకులు కాలువల శంకర్ , జిల్లా ఉపాధ్యక్షులు కాటారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

అబద్ధాలు చెప్పడంలో తండ్రిని మించిన తనయుడు కేటీఆర్

మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత సోమారపు సత్యనారాయణ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని: మాటల గారడీలో తండ్రిని మంత్రి కేటీఆర్ మించి పోయాడని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత సొమారపు సత్యనారాయణ అన్నారు. మంగళవారం గోదావరిఖని శివాజీ నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభలో మంత్రి కేటీఆర్ పూర్తి అబద్ధాలు మాట్లాడారని, ఏ ఒక్క మాట కూడా వాస్తవం లేదని అన్నారు. గోదావరిఖని జవహర్ లాల్ స్టేడియంలో సోమవారం జరిగిన నవనిర్మాణ సభ పూర్తి అర్థ రహితమని అన్నారు. రామగుండం ప్రాంతాన్ని బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందని, లాభాల్లో ఉన్న సింగరేణిని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. సభ వల్ల ఈ ప్రాంతానికి ఒరిగిందేమీ లేదని, ఎలాంటి ప్రాజెక్టులు, పథకాలు, ఇతర వరాలు ఇవ్వకుండా సభ ముగించడం ఈ ప్రాంత ప్రజలను నిరాశకు గురిచేసిందని తెలిపారు. సమావేశంలో రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ పి.మల్లికార్జున్, మందల కిషన్ రెడ్డి, కార్పొరేటర్ దుబ్బాసి మల్లేష్ లలితతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రామగుండంలో కోరుకంటికి తిరుగులేదు

బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీ నగర్ యూత్ జాయింట్ సెక్రటరీ నీలం భిక్షపతి



బొకే అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజక వర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు తిరుగులేదని బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీ నగర్ యూత్ జాయింట్ సెక్రటరీ నీలం భిక్షపతి అన్నారు. ఇక్కడ సకల వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండం నవ నిర్మాణ కేటీఆర్ సభ విజయవంతం అవడంతో మంగళవారం ఎమ్మెల్యేని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే చందర్ పిలుపుతో కేటీఆర్ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు.

అభినందనలు తెలిపిన నాయకులు



ఎమ్మెల్యేకు బొకే అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం: రామగుండంకు వంద కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరగా, సోమవారం గోదావరిఖనిలో జరిగిన రామగుండం నవ నిర్మాణ సభ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కేటాయిస్తామని హామీ ఇవ్వడం పట్ల ఎమ్మెల్యేను పలువురు నాయకులు అభినందించారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు, బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కాంపల్లి సతీష్, నాయకులు కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్‌లు కలిసి పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నూతి తిరుపతి, కంప్యూటర్ శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, కెంగర్ల సతీష్, నాగరాజు, రమేష్ తదితరులున్నారు.

మంత్రి కేటీఆర్‌కు గౌడ సంఘం నేతల వినతి

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం: సోమవారం గోదావరిఖనిలో జరిగిన రామగుండం నవ నిర్మాణ సభలో మంత్రి కేటీఆర్ కు తెలంగాణ గౌడ సంఘం నాయకులు సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. గీత కార్మిక కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించి, గీత కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని, తాటి చెట్టు ఎక్కడానికి సురక్షితమైన యంత్రాలను అందించి, గీత కార్మికులు ప్రమాద బారిన పడకుండా కాపాడాలని, మోపెడ్లు అందించాలని కోరారు. వినతి అందించిన వారిలో జిల్లా అధ్యక్షుడు కోట రవి గౌడ్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గడ్డం శ్యాం కుమార్ గౌడ్, అధికార ప్రతినిధి గున్నాల శ్రీధర్ గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం (గ్రూప్1) అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్, గోపా అధ్యక్షులు మండె రమేష్ గౌడ్, గీత కార్మిక సంఘం నాయకుడు బాలసాని స్వామిగౌడ్ ఉన్నారు.

శ్రీరామ నామంతో మార్మోగిన కల్వచర్ల

నవ తెలంగాణ-రామగిరి: మండలంలోని కల్వచర్లలో ఉన్న పురాతన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో గత ముప్పై నాలుగు రోజుల నుండి గురుస్వామి ఐదులాపురం బాపుచారి, ఏ.కమ్మరి బాపు ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షపరులను ఏకం చేసి పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 14న హనుమ జయంతితో దీక్షలు ముగుస్తుండడంతో చివరి మంగళవారం పురస్కరించుకుని ఇరవై నాలుగు గంటలు ఏకనామం శ్రీరామ జయరామ జయజయ రామ స్మరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శోభయాత్రను వైభవంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న గ్రామ ప్రవేశ ప్రధాన ద్వారంపై ఉన్న శివ, రామ, కృష్ణ దైవ జంటల విగ్రహాలకు పూజలు చేసి మాలాలంకరణ చేసి హనుమాన్ ధ్వజం ఎగురవేశారు.

క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే

భారత్ జాగృతి కప్ టోర్నీ నిర్వహణ

ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:
క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే భారత్ జాగృతి కప్ టోర్నీ నిర్వహించారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం 8వ కాలనీలోని అబ్దుల్ కలాం స్టేడియంలో భారత్ జాగృతి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ధ్రువ పాండవ టీం నిర్వహించిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో నాగపూర్ విటిసిపి జట్టు, భారత్ జాగృతి క్రికెట్ క్లబ్ జట్లు తలపడగా నాగపూర్ వీటీసిపి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 146 పరుగులు సాధించింది. అనంతరం 147 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ జాగృతి క్రికెట్ క్లబ్ జట్టు 16 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 150 పరుగులు సాధించి విజయ దుందుభి మోగించింది. గెలుపొందిన భారత్ జాగృతి క్రికెట్ క్లబ్ జట్టుకి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రూ.లక్ష 50 వేలు నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. రన్నరప్ కి ట్రోఫీతో పాటు లక్ష రూపాయల నగదును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంత పెద్ద టోర్నీని విజయవంతంగా నిర్వహించిన జాగృతి టీంకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేంగెర్ల మల్లయ్య, ఆర్జీ.2 వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్, కార్పొరేటర్లు శంకర్ నాయక్, భారత్ జాగతి నాయకులు కండెం సురేష్, టోర్నీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

రక్షణ చర్యలు విస్మరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోండి

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణిలో రక్షణ చర్యలు విస్మరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జీడీకే 2వ గనిలో మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మే 21, 22 తేదీల్లో డీజీఎంఎస్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 19న జరుగనున్న జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందంలోని 10వ సమావేశంలో మెరుగైన వేతన ఒప్పందం, అలవెన్సులు సాధించడానికి బీఎంఎస్ కృషి చేస్తోందని తెలిపారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు పెంచాల వెంకటస్వామి, మాదాసు రవీందర్, సాయవేణి సతీష్, జెల్ల తిరుపతి, తాట్ల లక్ష్మయ్య, ఎల్లావుల కోటయ్య, బోడకుంట రాజేశం, మంచినీళ్ల స్వామి, ఎర్రవెల్లి రమేష్, గుర్రం సురేష్, రాపెల్లి వజ్ర వేణు, చీకట్ల మల్లేశం, కుమ్మరి నాగేష్, ఆకుల కోటేశ్వర్,సంగాని సాంబయ్య, ఎ. శివరామకష్ణ, బండారి శ్యాంసుందర్, మల్లారం కొమురయ్య తదితరులున్నారు.



మాట్లాడుతున్న సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

పంచాయతీ కార్యదర్శులను విధుల నుండి తొలగిస్తామనడం హేయమైన చర్య

మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు

నవ తెలంగాణ-పెద్దపల్లి:
గత 15 రోజులుగా రెగ్యులర్ చేయాలని సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి చేరకుంటే తొలగిస్తామని బెదిరించడం రాష్ట్ర ప్రభుత్వం హేయమైన చర్య అని టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరసనకు విజయ రమణారావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. కార్యదర్శులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, నూగ్గిళ్ల మల్లయ్య, భూతాగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, తూముల శుభాష్, తాండూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సేవ చేయాలనే తపన ఉండాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మంథని:

ప్రజా ప్రతినిధులుగా పేదలకు సేవ చేయాలనే తపన, అభివృద్ధి చేయాలనే ఆరాటం ఉండాలని మున్సి పల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మంథని ఫ్రెండ్స్ క్లబ్‌లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి, సేవకు ఆత్మీయ వందనం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆమెను నిర్వాహకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గత పాలకులు ఏనాడు మంథని అభివృద్ధి గురించి పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో కొండేల మారుతి, తాటి బుచ్చన్న గౌడ్, మారుతి రావు, గుండ విజయలక్ష్మి పాపారావు, వేములలక్ష్మి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాం..

రాబోయే రోజుల్లో పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారంతో విశేష కృషి చేస్తామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మంగళవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పుట్టే శైలజ అధ్యక్షతన కౌన్సిల్ సభ్యులతో సాధన సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి అంశాలపై సభ్యులతో చర్చించి, సభ్యుల ఆమోదంతో తీర్మానం చేశారు. మంథని మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సిబ్బంది వేతనం వేయి రూపాయల హెచ్చింపుకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గుండ విజయలక్ష్మి పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, కాయితీ. సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ వేముల లక్ష్మీ సమ్మయ్య, వీకే రవి, కోఆప్షన్ సభ్యులు అంకరి పద్మజ కుమార్, ఎండీ యాకూబ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మంథనిలోని వివిధ వర్గాలకు చెందిన కార్మికులు కలిసి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో సీఎస్సీ హెల్త్ కేర్ ద్వారా లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ హాజరై అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హేమలతతో కలిసి శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. లేబర్ కార్డు ఉన్న కార్మికులకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి, జూనియర్ అసిస్టెంట్ నరేష్ , సీఎస్సీ జిల్లా ఇంచార్జి తిరుపతి, కార్మిక నాయకులు పుల్లయ్య, సుధాకర్, రామనారాయణ, వార్డు కౌన్సిలర్లు, కార్మికులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యువజన విభాగం కో-ఆర్డినేటర్‌గా సుద్దాల అనురాజ్

నవతెలంగాణ-గోదావరిఖని: బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రామగుండం కార్పొరేషన్ కో-ఆర్డినేటర్‌గా సుద్దాల అనురాజ్ నియమితులయ్యారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియామక ఉత్తర్వులను అనురాజ్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం కోఆర్డినేటర్ దొమేటి వాసు, మధు తదితరులున్నారు.

పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులు వెంటనే చెల్లించాలి

బీజేపీ రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మంథని: మంథని నియోజకవర్గంలో ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇతర సమస్యలు త్వరగా పరిష్కారం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మంథని ఆర్డీవో ఆఫీస్ ముందు చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులపై నియంత వైఖరిని విడనాడి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి చిలువేరి సతీష్, మండల ఇంచార్జి తోట మధుకర్, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదశివ్, ప్రధాన కార్యదర్శి సబ్బాని సంతోష్, ముత్తారం మండల ఇంచార్జ్ పోతారవేణి క్రాంతికుమార్, మండల ఉపాధ్యక్షులు బూడిద రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లిస్తే గుడిసెలెందుకున్నయ్?

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్

నవతెలంగాణ-మంథని: ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే గుడిసలెందుకు ఉన్నాయని, ఇండ్లు ఎంతమందికి ఇచ్చారో చూపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ అన్నారు. మంథని మండలం ధర్మారంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి శ్రీధర్‌బాబు పరిపాలనలో అనేక మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేశామని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్లను చూపిస్తారా అని ప్రశ్నించారు. ఊరికి 5 వందల చొప్పున ఇండ్లు ఇస్తే.. ఈనాడు డబుల్ బెడ్ రూం ఇండ్లు కావాలని పేదలు ఎందుకు అడుగుతున్నారని అన్నారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని.. ఎవరు ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బుద్దార్థి రవి, మాజీ సర్పంచ్ అంబీరు బాపు, మాజీ ఎంపీటీసీ ముత్యాల లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు రాజయ్య, నాయకులు తోంబూరపు తిరుపతి, కుమార్, తోటపల్లి బాపు, కట్టకోల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించిన జీఎం

నవతెలంగాణ-రామగిరి: సింగరేణి సంస్థలో జూనియర్ అసిస్టెంట్ పాత్ర కీలకమైందని, అందరూ మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఎంవీటీసీలో ఏర్పాటు చేసిన ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో వివిధ డిసిగ్నేషన్‌లో పనిచేసి జూనియర్ 0అసిస్టెంట్స్ గా ఎంపికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముందు, ముందు ఇంకా మంచి పదోన్నతులు పొందాలని, ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా అందరూ అవగాహన పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎంవీటీసీ హప్ బాబు, డీవైపీఎం ఎం.రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

నవతెలంగాణ-ఓదెల: మండలంలోని పొత్కపల్లి గ్రామంలో మంగళవారం అకాల వర్షం పడింది. అకాల వర్షానికి పిడుగు పడడంతో శనిగరపు శంకర్ అనే రైతుకు చెందిన ఎద్దు మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 70 వేలు ఉంటుందని, వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడం వల్ల రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

సీఎం కప్ క్రీడా పోటీలు పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

నవతెలంగాణ-పెద్దపల్లి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలో నిర్వహించే సీఎం క్రీడా పోటీలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చీఫ్ మినిస్టర్ కప్ 2023 ను ఈ నెల 15 నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల క్రీడా కారులు మే 12 లోగా మండల స్థాయిలో ఎంపీడీవోలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి వైభవ్ గైక్వాడ్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వై.తిరుపతి రావు, డిఆర్‌డిఓ శ్రీధర్, బీసి సంక్షేమ అధికారి రంగారెడ్డి, డిఈఓ మాధవి, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జీఎం. ఇండస్ట్రీస్ మధుసూదన చారీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన నేపథ్యంలో అరెస్టులు అక్రమం

టీఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్



మాట్లాడుతున్న టీఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని: రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ సోమవారం రామగుండంకు వచ్చిన సందర్భంగా తనతో పాటు వివిధ రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల, ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం అక్రమం అని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక మంత్రిగా ఈ ప్రాంతానికి వస్తున్న సందర్భంగా రామగుండం నియోజకవర్గానికి సంబంధించి సమస్యలపై ఒక మెమోరండం ఇవ్వాలనుకున్నామని, అందుకు పర్మిషన్ ఇవ్వాలి, లేకపోతే లేదని కానీ ఇలా నిర్బందించడం ఏంటని ప్రశ్నించారు. అరెస్టులకు కారణమై హక్కులకు భంగం కలిగించినందుకు బాధ్యత వహిస్తూ కేటీఆర్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కొయ్యడ శివరాం, అల్లేపు తిరుపతి, గాజుల రమేష్, జి.అఖిల్ వర్మ, కుమారస్వామి తదితరులున్నారు.

ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో స్వచ్ఛ పక్వాడాపై అవగాహన



మాట్లాడుతున్న ఈఎస్ఐసీ రామగుండం డాక్టర్ అంజయ్య

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంలో మంగళవారం స్వచ్ఛా పక్వాడాపై ఈఎస్ఐసీ రామగుండం డాక్టర్ అంజయ్య, బ్రాంచి మెనేజర్ డికె.రావు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో ఫైర్ సేఫ్టీ, మెడికల్ డిపార్ట్‌మెంట్ వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులున్నారు.

అక్రమ అరెస్టులతో నిరసనలు ఆపలేరు

వైఎస్సార్‌టీపీ రామగుండం ఇంఛార్జి జిమ్మిబాబు



నవతెలంగాణ-గోదావరిఖని: అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల నిరసనలు ఆపలేరని, మంత్రి కేటీఆర్ దమ్ముంటే ప్రజాక్షేత్రంలో కొట్లాడాలని రామగుండం నియోజకవర్గ వెలెస్సార్ తెలంగాణ పార్టీ ఇంచార్జి జిమ్మీ బాబు ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. సోమవారం జరిగిన కేటీఆర్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే సైతం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద సృష్టించాలన్న, సంపద ప్రజలకు పంచాలన్నా, అభివృద్ధి కోసం కేటాయించాలన్నా అది కేవలం వైఎస్సార్ తెలంగాణ పార్టీ వల్లే సాధ్యమని వెల్లడించారు.

పలు వివాహాలకు ఆర్థిక చేయూత



ఆర్థిక సహాయం అందజేస్తున్న కేసీఆర్ సేవాదళం నాయకులు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: జిల్లా కేంద్రంలోని 14 వార్డ్ నల్లపోచమ్మ వీధికి చెందిన సమిర్ ఖాన్ కూతురు వివాహానికి, అందుగులపల్లిలోని మర్రి రమేష్ కూతురు సౌమ్య వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కేసీఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌ని కోరారు. వెంటనే స్పందించిన కేసీఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పోతాని పురుషోత్తం, కేసీఆర్ సేవా దళం నాయకుల ద్వారా మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, వార్డు సభ్యులు పుల్లూరి రాజేష్, జిల్లా నాయకులు మేరుగు రవీందర్, మీరజ్, సమీర్ ఖాన్, జాఫర్, జెట్టి సతీష్ , పుల్లూరి రాజేష్, మారెం రాహుల్, దామ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్అండ్‌పీసీ సిబ్బందికి గుర్తింపు సంఘం అండగా ఉంటుంది

నవతెలంగాణ-రామగిరి: స్థానిక రాణీ రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో టీబీజీకేఎస్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య సెక్యూరిటీ సిబ్బందిని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్లవేళలా సెక్యూరిటీ సిబ్బందికి అండగా ఉంటామని, వారి సమస్యలు పరిష్కరించడంలో టీబీజీకేఎస్ ముందుంటుందని అన్నారు. సిబ్బంది సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జీఎం కమిటీ సభ్యులు ఈసంపల్లి రమేష్, డిపార్ట్‌మెంట్ సెక్రటరీ బైరం సదానందం, టీబీజీకేఎస్ నాయకులు బొట్ల శివశంకర్, డి.తిరుపతి, కమటం రామస్వామి, పులిపాక రాజన్న, మామిడిపెల్లి శ్రీనివాస్, ముజాఫర్ అలీ, కాసర్ల తిరుపతి, నాగరాజు, రామగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.